ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
5 Lines Rs.250 only
Classifieds & Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 22-01- 2025 సంపుటి: 15 , సంచిక: 293 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

### దావోస్ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం

# తొలి ఒప్పందం

## పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ పరిశ్రమ విస్తరణ



కొత్తగా సీసా మూతల యూనిట్ ఏర్పాటుకు సిద్ధం..
కామారెడ్డిలో స్థలం ఇస్తామన్న సీఎం..
మెఘా రూ.15 వేల కోట్ల పెట్టుబడులు.. 3 ఒప్పందాలు..
పంప్డ్, ఎనర్జీ స్టోరేజీ, పర్యాటకంలో ప్రాజెక్టులు..
500 కోట్లతో స్కైరూట్ రాకెట్ తయారీ కేంద్రం
పలువురు పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చలు

హైదరాబాద్, జనవరి 21: దావోస్‌లో పెట్టుబడుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం బోణీ కొట్టింది. విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణలో రెండు తయారీ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని యూనీ లీవర్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామనిబీ సీసా మూతలు ఉత్పత్తి చేయడానికి కొత్త తయారీ యూనిట్ పెడతామని ప్రకటించింది. యూనీ లీవర్ ఉత్పత్తులు ఎక్కువగా ద్రవ రూపంలో సీసాల్లో అమ్ముడవుతున్నాయి. ప్రస్తుతం బాటిల్ క్యాప్‌లను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. రాష్ట్రంలోనే సీసా మూతలను ఉత్పత్తి చేస్తే దిగుమతి అవసరం ఉండదని కంపెనీ తెలిపింది. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చిన యూనీ లీవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని, కామారెడ్డి జిల్లాలో తగిన స్థలాన్ని కేటాయిస్తామని స్పష్టం చేశారు. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం మంగళవారం పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. పెట్టుబడుల ఆకర్షణకు ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్లో యూనీ లీవర్ సీఈవో హీన్ షూ మేకర్,

తరువాయి 2వ పేజీలో...



### రియల్టర్ అనుచరుడిపై

# ఎంపీ ఈటల దాడి

ప్లాట్లు కొన్నవారిని ఇబ్బంది పెడుతున్నారంటూ కొట్టిన వైనం
ఆపై దాడికి దిగిన ఎంపీ అనుచరులు.. ఇద్దరికి గాయాలు
పోలీసులకు బాధితుల ఫిర్యాదు.. ధర్మాన్ని కాపాడేందుకే: ఈటల

మేడ్చల్, జనవరి 21 (ప్రజాకలం ప్రతినిధి): సుదీర్ఘ రాజకీయ జీవితంలో సౌమ్యుడిగా పేరున్న బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్.. ఆవేశానికి లోనయ్యారు. పేద ప్రజలు కొనుక్కున్న స్థలాల్లో ఇల్లు కట్టుకునేందుకు వారికి అనుమతులు రాకుండా ఇబ్బంది పెడుతున్నారంటూ ఓ రియల్ వ్యాపారి అనుచరుడిపై చేయి చేసుకున్నారు. ఆ వెంటనే ఈటల అనుచరులు కూడా అతనిపై దాడికి పాల్పడ్డారు. దీంతో అతనికి తీవ్రగాయాలయ్యాయి. మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోచారం మునిసిపల్ పరిధిలోని కొర్రెముల ఏకశిలానగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్లాట్ల బాధితుల తరఫున ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం స్థల పరిశీలనకు వెళ్లారు. ఆ సమయంలో వెంచర్‌లోనే ఉన్న సదరు

తరువాయి 2వ పేజీలో...



### సంక్షేమ పథకాలలో

# తెలంగాణ ఆదర్శం

**- స్పీకర్ ప్రసాద్‌కుమార్**

హైదరాబాద్, జనవరి 21 (ప్రజాకలం ప్రతినిధి): ప్రజలకు అవస రమైన అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పన, వాటిని చట్టాలుగా ఆమోదించడంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆదర్శం(మోడల్)గా ఉందని స్పీకర్ ప్రసాద్‌కుమార్ అన్నారు. భారత రాజ్యాంగ విలువలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచే చేస్తోందన్నారు. పట్నాలో మంగళవారం ప్రారంభమైన అఖిల భారత ప్రిసైడింగ్ అధికారుల సదస్సులో తెలంగాణ నుంచి స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో మెజారిటీ ప్రజలకు సంబంధించిన వ్యవసాయం, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు, సామాజిక పథకాలు, మౌలిక వసతుల కల్పన వంటి కీలక అంశాలకు తెలంగాణ శాసనసభ ప్రాముఖ్యతనిచ్చిందన్నారు. రైతుల భూ వివరాలకు ఉపయోగపడే భూ భారతి చట్టం, యువతకు సంబంధించిన 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' వంటి చట్టాల రూపకల్పన ద్వారా తెలంగాణ శాసనసభ మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహకారం

## రైతులకు 30 వేల కోట్ల సబ్సిడీ - ఎరువుల కొరత లేకుండా చేశాం
## పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తాం -కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, జనవరి 21 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం ఆయన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం, ఏసీ ఫంక్షన్ హాల్, వాణిజ్య భవన సముదాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులకు ఎరువులపై రూ.30 వేల కోట్ల రాయితీ అందించిదని తెలిపారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి ఏటా వారి ఖాతాల్లో రూ.6 వేల చొప్పున జమ చేస్తోందని చెప్పారు. రైతులు యూరియా బస్తాల కోసం చెప్పులు లైన్‌లో పెట్టి ఎదురుచూసే పనిలేకుండా కేంద్ర ప్రభుత్వం రామగుండంలో ఎరువుల పరిశ్రమ ఏర్పాటు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఏ పార్టీ అయినా ఓట్లు వేసింది ప్రజలేనని, ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి ఎలాంటి భేషజాలు లేకుండా పనిచేస్తామని చెప్పారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పార్టీలకు అతీతంగా అందరం కలిసే ఉంటామని, కొట్లాడుకునే జమానా పోయిందన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు రాక మాజీ సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభు త్వం బిల్లులను విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు.

### 16 మంది మావోయిస్టుల

# కాల్చివేత

వీరిలో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి
చంద్రబాబుపై అలిపిరి దాడిలో సూత్రధారి
మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యులు మనోజ్, గుడ్డు, బాలన్న,
నల్లగొండకు చెందిన హనుమంతు?
వ్యూహాత్మకంగా వ్యవహరించిన పోలీసులు.. నిఘా
సమాచారంతో గరియాబంద్ దిగ్బంధం



2లో



### జీహెచ్ఎంసీ మేయర్‌పై

# బీఆర్ఎస్ అవిశ్వాసం!

గ్రేటర్‌పై పట్టు నిలుపుకొనేలా పార్టీ వ్యూహం
నగర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ భేటీ
విజయలక్ష్మిపై అవిశ్వాసంపై సుదీర్ఘ చర్చ

హైదరాబాద్, జనవరి 21 (ప్రజాకలం ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని బీఆర్ఎస్ యోచిస్తోంది.

తరువాయి 2వ పేజీలో...

### వర్గీకరణను అడ్డుకుంటోంది కొందరు

# మాల నేతలే..

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ



హైదరాబాద్, జనవరి 21 (ప్రజాకలం ప్రతినిధి): కాంగ్రెస్‌లో సాధారణంగా రెడ్ల ఆధిపత్యం ఉంటుందని, అలాంటిదిప్పుడు ఆ పార్టీలో మాల సామాజిక వర్గానిదే ఆధిపత్యం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. తెలంగాణలో వెంకటస్వామి కుటుంబంలో ముగ్గురు పదవులు అనుభవిస్తున్నారని, ఆర్థికంగా, రాజకీయంగా, శక్తిమంతులైన వారు వర్గీకరణకు అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపించారు. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో మంగళవారం ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా రెడ్ల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా, పార్టీలు, వర్గీకరణపై వేసిన కమిషన్లు వర్గీకరణను కోరుకుంటుంటే, మాల సామాజిక వర్గంలోని కొందరు నేతలు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అగ్రకులాలలో పాటు అన్ని కులాల్లోని పేద ల కోసం తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, వారికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తనకు ఎన్నో పార్టీలు రాజకీయంగా అవకాశాలు ఇచ్చినా తాను ఎలాంటి పదవులను స్వీకరించలేదని చెప్పా రు. ఫిబ్రవరి 7న నిర్వహించనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతుల సభకు పెద్ద సంఖ్యలో మాదిగలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ హయాంలో

# క్రైమ్ సిటీగా హైదరాబాద్

సమస్యల సుడిగుండంలో మహానగరం
రేవంత్‌కు పాలన చేతకాదని ప్రజలకు అర్థమైంది
నగర అభివృద్ధిని గాలికి వదిలేశారు: కేటీఆర్



2లో

## దావోస్ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం

# తొలి ఒప్పందం

మొదటి పేజీ తరువాయి...

చీఫ్ సప్లయ్ చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు జరిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచ దిగ్గజ కంపెనీగా యూనీలీవర్‌కు పేరుంది. మన దేశంలో హిందుస్థాన్ లీవర్ పేరిట వ్యాపారాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ఉన్న వ్యాపార అవకాశాలను సీఎం రేవంత్ వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలు, నైపుణ్యమున్న మానవ వనరులు, ప్రభుత్వ ప్రోత్సాహాలను తెలిపారు. దక్షిణ భారత దేశంలోని అన్ని రాష్ట్రాలకూ తెలంగాణ వారధిగా ఉంటుందని, అనుకూల వాతావరణం తోపాటు తూర్పు, పడమరన ఉన్న మిగతా రాష్ట్రాలకు ముఖ ద్వారంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో వినియోగ వస్తువులకు భారీ మార్కెట్ ఉందని, సులభతర వ్యాపార విధానాలు అదనపు బలమని చెప్పారు. తెలం గాణ రైజింగ్ 2050 విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళిక ప్రపంచంలో అత్యుత్తమంగా అందరినీ ఆకర్షిస్తోందన్నారు. దాంతో, తెలంగాణలో వ్యాపారాల విస్తరణకు, కొత్త యూనిట్ ఏర్పాటుకు యూనీ లీవర్ ముందుకొచ్చింది. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎంవో ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పెట్టుబడుల ప్రోత్సాహ విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**స్కైరూట్ రూ.500 కోట్ల పెట్టుబడులు**

తెలంగాణలో ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని ప్రైవేటు రంగంలో తొలి అంతరిక్ష ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించిన స్కైరూట్ కంపెనీ ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ వ్యవస్థాపకుడు పవన్ కుమార్ చందన దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నారు. ఒప్పందం ప్రకారం.. తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్‌ను స్కైరూట్ ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ఒప్పందంపై సీఎం రేవంత్ ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు చెందిన సంస్థ అత్యాధునిక సాంకేతిక రంగంలో విజయం సాధించటం గర్వంగా ఉందన్నారు. స్కైరూట్‌తో ప్రభుత్వ భాగస్వామ్యం అంతరిక్ష రంగంపై తమ వ్యూహాత్మక దృష్టిని చాటిచెబుతుందన్నారు. త్వరలోనే హైదరాబా ద్‌ను ప్రైవేట్ రంగ అంతరిక్ష కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అభివృద్ధి చేస్తామన్నారు. తె లంగాణలో పెట్టుబడులు పెట్టడం తమకు సంతోషంగా ఉ ందని స్కైరూట్ సహ వ్యవస్థాప కుడు పవన్ కుమార్ చందన అన్నారు. తెలంగాణ రైజింగ్, హైదరాబాద్ రైజింగ్ లక్ష్య సాధనలో భాగం పంచుకుంటామన్నారు.

**పారిశ్రామికవేత్తలతో చర్చలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సదస్సులో వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. కృత్రిమ మేధ (ఏఐ)తో కూడిన ఉత్పత్తుల్లో ప్రపంచ ఖ్యాతిగాంచిన కాలిఫోర్నియా కేంద్రం గా ఉన్న సాంబానోవా కంపెనీ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ సూలేతో చర్చలు జరిపారు. ప్రధానం గా తెలంగాణలో సెమీ కండక్టర్ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడుల అవకాశాలపై చర్చి ంచారు. కంపెనీతో చర్చలు సానుకూలంగా ముగిశాయని, త్వరలో నిర్ణయం తీసుకునే అవ కాశాలు ఉ న్నాయని తెలిపాయి.

**దేశానికి మార్గదర్శకంగా తెలంగాణ: మంత్రి శ్రీధర్‌బాబు**

ప్రపంచ ఆర్థిక సదస్సు సమావేశాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. టెక్నాలజీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ ప్రపంచస్థాయిలో ఖ్యాతి గడించిందని, ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న టీకాల్లో దాదాపు 70 శాతం హైదరాబాద్‌లోనే తయారవుతున్నాయని వెల్లడించారు. దేశంలోనే తలసరి ఆదాయంలో నంబర్-1గా ఉందన్నారు. ప్రభుత్వ పథకాల్లో అత్యాధునిక టెక్నాలజీ వినియోగం, సంక్షేమ పథకాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ప్రత్యామ్నాయ ఇంధన తయారీ పరిశ్రమలు, ఆహారశుద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా నైపుణ్య శిక్షణపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. అంతకుముందు సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ఆహారశుద్ధి శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ప్రారంభించారు.

# అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## - జాబితాల్లో పేర్లు లేని వారి నుండి మళ్ళీ దరఖాస్తుల స్వీకరణ

## ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు



సుల్తానాబాద్,జనవరి 21: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభకు ఎమ్మెల్యే విజయరమణ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామ సభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.గత బీఆర్ఎస్ సర్కార్ పదేళ్ల తమ పాలనలో ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం,రూ.500 లకే వంట గ్యాస్,రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు,ఇండ్లకు ఉచిత కరెంటు వంటి పథకాలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని,ప్రస్తుతం కొత్తగా ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు ఒక వెయ్యి చొప్పున వారి ఖాతాల్లో జమ,పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని చెప్పారు.పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉ ంటుందన్నారు.ఈ విషయంలో ఎలాంటి అవినీతికి, అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.తమ ప్రభుత్వం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, సన్నవడ్ల కు రూ.500 ల చొప్పున బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు.ఇలాంటి ఏ సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయని బీఆర్ఎస్ రైతు దీక్షల పేరిట మొసలి కన్నీరు కారుస్తోందని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.10 ఏళ్ల పాటు ప్రజలను మభ్యపెట్టి,రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అధోగతి పాలు చేసిన ఆ పార్టీ అగ్రనాయకత్వం ఆత్మ పరిశీలన చేసుకోకుండా ఆందోళనలు చేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గొల్లపల్లి గ్రామంలో తాను ఇచ్చిన హామీ మేరకు సిసి రోడ్లను నిర్మిస్తున్నామని,గ్రామానికి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,దాన్నాయక దామోదర్ రావు,చిలుక సతీష్,జాని,శ్రీగిరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బండారి రమేష్,పన్నాల రాములు, సంపత్ రావు,సందీప్,రాజు,రాజీ రెడ్డి, ఎంపీడీఓ,తహసీల్దార్,ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# రియల్టర్ అనుచరుడిపై ఎంపీ ఈటల దాడి

మొదటి పేజీ తరువాయి...రియల్ వ్యాపారి అనుచరులను గమనించిన బాధితులు.. తమను ఇబ్బందులకు గురి చేస్తున్నది వారేనంటూ ఎంపీకి చూపించారు. దీంతో ఈటల ఆవేశంతో వేగంగా వెళ్లి రియల్ వ్యాపారి అనుచరుడు రఫీక్ చెంప చెళ్లుమనిపించారు. వెంటనే ఈటల చుట్టూ ఉ న్న ఆయన అనుచరులు కూడా ఆగ్రహంతో రఫీక్‌తోపాటు మరో వ్యక్తి గ్యార ఉపేందర్‌పైనా దాడి చేశారు. ఈ దాడిలో రఫీక్, ఉపేందర్‌లకు గాయాలయ్యాయి. రఫీక్‌కు తీవ్ర గాయాలు కావడంతో అతడు గాంధీ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. కాగా, తమపై దాడికి పాల్పడ్డ ఎంపీ ఈటల రాజేందర్, ఆయన అనుచరులపై రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుచరుడు గ్యార ఉపేందర్.. పోచారం ఐటీ కారిడార్ పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈటలతోపాటు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, కాలనీ వాసులు శివారెడ్డి, జుబేర్ అక్రమ్, మరో 20 మంది కలిసి తమపై విచక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఎంపీ ఈటల రాజేందర్‌పై ఫిర్యాదు అందిందని మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి ధ్రువీకరించారు.

**ధర్మాన్ని కాపాడేందుకే: ఈటల రాజేందర్**

ఏకశిలానగర్ ఘటనపై ఎంపీ ఈటల రాజేందర్ స్పందిస్తూ.. తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఎవరిపైనా చేయి చేసుకోలేదన్నారు. కానీ, ఈ వ్యవస్థను చూసి తట్టుకోలేక.. ప్రజల ఓట్లతో గెలిచిన బిడ్డగా పేదల పక్షాన నిలబడి ధర్మాన్ని కాపాడాటానికే ఈ విధంగా ప్రవర్తించాల్సి వచ్చిందని తెలిపారు. 'ఎంపీ వచ్చి ఏం పీకుతాడు?' అని వారు అన్నట్లు తనకు తెలిసిందని, వారికి ఇచ్చిన 'పనిష్మెంట్'ను తాను తప్పుగా భావించడం లేదని అన్నారు. అన్యాయానికి అండగా ఉన్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. ఏకశిలానగర్‌లో దౌర్జన్యాలపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, నవీన్ మిత్తల్‌కు, కలెక్టర్‌కు, సీపీకి లేఖ రాస్తానన్నారు. వారు స్పందించి ప్రజల ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ హయాంలో క్రైమ్ సిటీగా హైదరాబాద్

## సమస్యల సుడిగుండంలో మహానగరం

## రేవంత్‌కు పాలన చేతకాదని ప్రజలకు అర్థమైంది

## నగర అభివృద్ధిని గాలికి వదిలేశారు: కేటీఆర్



హైదరాబాద్, జనవరి 21: కాంగ్రెస్ నిర్లక్ష్యపు పాలనతో హైదరాబాద్ సుడిగుండంలో చిక్కుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సేఫ్ సిటీ.. కాస్తా క్రైమ్ సిటీగా మారింద ఆరోపించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో తలసాని నివాసంలో కేటీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. నగరంల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో కంచెలు వేసి కాపాడిన ప్రభుత్వ పార్కులకు కాంగ్రెస్ పాలనలో రక్షణ లేకుండా పోయిందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చేతకాదనే నిజాన్ని హైదరాబాద్ వాసులు అర్థం చేసుకున్నారని చెప్పారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కట్టడాలు, నిర్మాణాల నిర్వహణ కూడా కాంగ్రెస్ సర్కారుకు చేతకావడం లేదన్నారు. ప్రభుత్వానికి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడాలన్న సోయి లేకపోవడం దురదృష్టకరమని వాపోయారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీ కూడా హైదరాబాద్‌లో అమలుకావడం లేదని ఆరోపించారు. గ్రామసభలు, వార్డుసభల పేరిట సర్కారు ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హైదరాబాద్ అభివృద్ధిని గాలికొదిలేసిన సర్కారుకు నగర ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# 16 మంది మావోయిస్టుల కాల్చివేత



**వీరిలో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి**
**చంద్రబాబుపై అలిపిరి దాడిలో సూత్రధారి**
**మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యులు మనోజ్, గుడ్డు, బాలన్న, నల్లగొండకు చెందిన హనుమంతు?**
**వ్యూహాత్మకంగా వ్యవహరించిన పోలీసులు.. నిఘా సమాచారంతో గరియాబంద్ దిగ్బంధం**

చర్ల: ఛత్తీసగఢ్‌లో మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. గరియాబంద్- ఒడిసాల్లోని నౌపాడ జిల్లాల పరిధిలోని కుల్హారీఘాట్ అడవుల్లో రెండ్రోజులుగా జరుగుతున్న భారీ ఎన్‌కౌంటర్‌లో 16 మంది మావోయిస్టులు మృతిచెందారు. అయితే, మృతుల సంఖ్య 27గా ప్రచారం జరుగుతోంది. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి అలియాస్ అప్పారావు అలియాస్ జయరాంరెడ్డి ఉన్నారు. ఆయన అసలు పేరు రామచంద్రారెడ్డిగారి ప్రతాపరెడ్డి. ఆయనపై రూ.కోటి రివార్డు ఉంది. అలిపిరిలో క్లైమోర్ మైన్ ఘటన మొదలు.. పలు దాడుల్లో చలపతిది కీలక పాత్ర. నిజానికి అబూజ్‌మఢ్‌ను కంచుకోటగా మలచుకున్న చలపతి, ఇతర అగ్రనాయకులు అక్కడ పోలీసుల ఎన్‌కౌంటర్లు పెరగడంతో గరియాబంద్‌ను సురక్షిత స్థావరంగా మలచుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. కుల్హారీఘాట్ రక్షిత అటవీ ప్రాంతంలో చలపతి, అతని అనుచరులు.. మొత్తం 60 మంది మావోయిస్టులు తలదాచుకున్నట్లు నిఘావర్గాలు ఛత్తీసగఢ్ పోలీసులకు సమాచారం అందించాయి. దీంతో.. ఈ నెల 19వ తేదీ రాత్రి గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా, ఒడిసాలోని నౌపాడ ఎస్పీ గుండాల రాఘవేంద్ర, ఒడిసా నక్సల్స్ ఆపరేషన్ డీఐజీ అఖిలేశ్వర్‌సింగ్, కోబ్రా కమాండెంట్ డీఎస్ కథాటే నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సుమారు 1,000 మంది జవాన్లు రంగంలోకి దిగారు. ఒడిసా యాంటీ-నక్సల్స్ విభాగం స్పెషల్ ఆపరేషన్ గ్రూప్(ఎసవోజీ)కి చెందిన 3 యూనిట్లు నాలుగు డ్రోన్ కెమెరాలతో అర్ధచంద్రాకారంలో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టగా.. మిగతా భాగాన్ని ఛత్తీసగఢ్ డీఆర్జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా బలగాలు చక్రవ్యూహం మాదిరిగా దిగ్బంధనం చేశాయి. నక్సల్స్ ఎటూ తప్పించుకునే వీలులేకుండా ముందుకు సాగాయి. పారిపోతున్న మావోయిస్టులను గుర్తించేందుకు డ్రోన్ కెమెరాలను రంగంలోకి దింపా యి. ఆ అడవి నుంచి బయటకు వెళ్లే మార్గాల్లో ఐదు కి.మీ. దూరంలో డాగ్‌స్క్వాడ్స్‌ను మోహరించాయి.

# డబ్బుతో కొనలేని సంతోషం

ఎండపల్లి, జనవరి 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) ఓ మానసిక శాస్త్ర వెత్తని స్థితిమంతురాలు అయిన ఓ అందమైన యువతి కలిసి తన జీవితం చాలా వృధాగా మారిపోయిందని తన జీవితం లో ఏమీ లేదని చెప్పింది ఎలాంటి సంతోషం కూడా లేదని చెప్పింది సంతోషంగా ఉండి పొందే మార్గాలు చెప్పాలని అతన్ని కోరింది వెంటనే అతను తన ఆఫీసుని ఊడ్చి శుభ్రపరిచే ఒక స్త్రీ ని పిలిచాడు. సంతోషం ఎలా సంపాదించా లో ఈవిడ మీకు చెబుతుందని ఆ అందమైన యువతికి చెబుతాడు. మీరు ఆమె చెప్పే విషయాలని చాలా జాగ్రత్తగా వినాలి. అదే మిమ్మల్ని నేను కోరుతున్నానని కూడా ఆమెకు చెబుతాడు తన చేతిలో చీపురు ఓ మూలన పడేసి పని మనిషి అయిన ఆ స్త్రీ యువతి ముందు ఉన్న కుర్చీలో కూర్చుని ఈ విధంగా చెప్పింది నా భర్త మలేరియా వల్ల చనిపోయాడు ఆ తర్వాత మూడు నెలలకి నా ఒక్కగా నొక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. నాకు ఏమీ మిగల్లేదు నిద్రపోలేకపోయా ను అంతా దుఃఖం!! ఏమీ తినలేకపోయాను! ఆత్మహత్య చేసుకోవాలనిపించేది ఎవరు పలకరించినా చిన్న చిరునవ్వు తోనైనా వారిని పలకరించలేదు ఇలాంటి పరిస్థితుల్లో వున్నప్పుడు ఓరోజు మా ఇంటి ముందు చిన్న కుక్కపిల్లను గమనించాను. చాలా చలిగా ఉంది. ఆ కుక్కపిల్లని నా ఇంటిలోకి రానిచ్చాను. కొన్ని వేడిపాలని ఓ గిన్నెలో పోసి దాని ముందుపెట్టాను. అది ఆ పాలను తాగింది. ఆ గిన్నెను కూడా నాకేసింది. ఆ తరువాత నా దగ్గరికి వచ్చింది. నా కాళ్లని చాలా ప్రేమతో నాకింది. తన ఒంటి మీద వున్న బూరుతో రుద్దింది. అది వ్యక్తపరిచిన ఆనందాన్ని చూసి అనుకోకుండా నాకు చిరునవ్వు వచ్చింది కొన్ని నెలల తరువాత నేను నవ్విన చిరునవ్వు అది నేను ఆలోచనల్లో పడ్డాను ఓ చిన్న సహా యం ఆ కుక్కపిల్లకి చేయడంవల్ల నాకు సంతోషం కలిగిందే మరి ఇంకాస్త సహాయం తోటి వాళ్లకి చేస్తే ఇంకా కాస్త సంతోషం కలుగు తుంది కదా అని అన్పించింది తెల్ల వారి మా పక్కింట్లో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రొట్టెలు చేసి ఇచ్చాను ఆరోజునుంచి ప్రతి రోజు ఎవరికో ఒకరికి ఏదో సహా యం చేస్తూ వచ్చాను వాళ్లు పొంది న సంతోషాన్ని చూసి నాకు సంతో షం వేసేది ఈ రోజు నా కన్నా ఆనందంగా ఉన్న మనిషి ఎవర న్నా ఉన్నారా అని అన్పిస్తుంది ఆనందంగా తింటున్నాను. ఇంకా ఆనందంగా నిద్రపోతున్నాను ఎదుటి వాళ్లకి ఇవ్వడంలో నాకు ఆనందం కన్పిస్తుంది డబ్బుతో ఏదైనా మీరు కొనుక్కోగలరు కాని సంతోషాన్ని కొనుక్కోలేరు అని నాకు అనిపించింది.

అది మనకి మనం పొందాల్సి ఉ ంటుంది ఆ అందమైన యువతికి సంతోషం అంటే ఏమిటో ఆనందం అంటే ఏమిటో బోధపడింది నువ్వు ఎంత సంతోషంగా ఉ న్నావన్న దాన్ని బట్టి జీవితంలో అందం అనేది వుంటుంది నీవల్ల ఎంత మంది సంతోషంగా ఉన్నారు అన్నది ఇంకా ముఖ్య మైంది సంతోషం అనేది గమ్యం కాదు! అది ఒక ప్రయాణం!! సంతోషం మరో రోజు లో లేదు ఇప్పుడే ఉంది అలాగే సుఖం సంతోషం తాత్కాలికం ఆనందం అనేది పరాకాష్ట ఇలాంటి శాశ్వత మైన ఆనందాన్ని పొందాలంటే ధ్యానమార్గమే సరైనది.

## జీహెచ్ఎంసీ మేయర్‌పై

# బీఆర్ఎస్ అవిశ్వాసం!

మొదటి పేజీ తరువాయి...

తమ పార్టీ తరఫున కార్పొరేటర్‌గా గెలిచి జీహెచ్ఎంసీ మేయర్ పదవిని చేపట్టిన విజయలక్ష్మి.. కాంగ్రెసలోకి మారిన నేపథ్యంలో ఈ ఆలోచన చేస్తోంది. తద్వారా రాజకీయంగా గ్రేటర్ హైదరాబాద్‌పై పట్టు నిలుపుకొనే వ్యూహాలు రచిస్తోంది. ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ నివాసంలో గ్రేటర్ పరిధిలోని ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మేయర్‌పై అవిశ్వాసం విషయంపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమావేశం అనంతరం తలసాని తెలిపారు. కాగా, పార్టీకి ప్రస్తుతం ఉన్న బలం ఎంత? ఇతర సభ్యుల మద్దతు కూడగట్టడం ఎలా? అన్న అంశాలపై భేటీలో చర్చ జరిగినట్టు తెలిసింది. గ్రేటర్‌పై పట్టు జారలేదన్న సంకేతాలిచ్చేలా అవిశ్వాసం ఉండాలని, ఒకవేళ తగినంత మంది సభ్యుల మద్దతులేక అవిశ్వాసం వీగిపోతే.. ప్రతికూల పరిణామాలు ఉంటాయన్న అభిప్రాయమూ వ్యక్తమైనట్టు సమాచారం. అవిశ్వాసం పెట్టాలా? వద్దా? అన్నదానిపై శని లేదా ఆదివారం తుది నిర్ణయం తీసుకుంటామని ఓ ఎమ్మెల్యే తెలిపారు.

**131 మంది మద్దతు ఉంటేనే..**

మేయర్‌పై అవిశ్వాసం పెట్టాలని బీఆర్ఎస్ యోచిస్తున్న నేపథ్యంలో.. జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం అవిశ్వాసం ఎప్పుడు పెట్టాలి? ఎంత మంది సభ్యుల మద్దతు అవసరం? ఎందరి మద్దతు ఉంటే అవిశ్వాసం నెగ్గుతుంది? అన్న అంశాలపై చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో నూతన మునిసిపల్ చట్టాన్ని తీసుకువచ్చిన గత ప్రభుత్వం.. జీహెచ్ఎంసీ చట్టంలోనూ పలు సవరణలు చేసింది. అంతకుముందు రెండేళ్ల పదవీకాలం పూర్తయ్యాక మేయర్‌పై అవిశ్వాసం పెట్టే అవకాశముండగా.. దానిని నాలుగేళ్లకు పెంచారు. జీహెచ్ఎంసీ ప్రస్తుత పాలకమండలి ఏర్పాటై 2025 ఫిబ్రవరి 10వ తేదీకి నాలుగేళ్లు పూర్తి కానుంది. దీంతో బీఆర్ఎస్ అవిశ్వాసం పెట్టాలనుకుంటే ఫిబ్రవరి 10 తర్వాతే పెట్టాలి. చట్టం ప్రకారం 50 శాతం సభ్యుల మద్దతుతో ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించే జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం కోసం ముందుగా లేఖ ఇవ్వాలి. దానిని పరిశీలించిన అనంతరం ప్రత్యేక సమావేశం నిర్వహణకు కలెక్టర్ తేదీని ప్రకటిస్తారు. ఆ సమావేశంలో రెండింట మూడో వంతు మంది అవిశ్వాసానికి మద్దతు తెలపాలి. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మందికి గాను ప్రస్తుతం 146 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వీరికితోడు 50 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి కౌన్సిల్‌లో196 మంది సభ్యులున్నారు. వీరిలో 131 మంది మద్దతు తెలిపితే అవిశ్వాసం నెగ్గుతుంది. లేనిపక్షంలో అవిశ్వాసం వీగినట్టే. అదే జరిగితే. మరో ఏడాది వరకు అవిశ్వాసం పెట్టే అవకాశం లేదు. కానీ, అప్పటికే పాలకమండలి గడువు ముగుస్తుంది.

**సభ్యుల మద్దతు ఎలా?**

గ్రేటర్ కౌన్సిల్‌లో 198 మంది సభ్యులున్న దృష్ట్యా.. 98 మంది మద్దతుంటేనే ప్రిసైడింగ్ అధికారి అవిశ్వాసంకు అనుమతిస్తారు. 2020 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్-56, బీజేపీ-48, ఎంఐఎం- 44, కాంగ్రెస్-2 స్థానాల్లో గెలిచాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పలువురు కార్పొరేటర్లు పార్టీలు మారారు. మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి హస్తం గూటికి చేరారు.

ప్రస్తుతం బీఆర్ఎస్ కార్పొరేటర్ల సంఖ్య 40, బీజేపీ-41, ఎంఐఎం-41, కాంగ్రెస-24గా ఉంది. గ్రేటర్‌లోని 24 నియోజకవర్గాల్లో ప్రస్తుతం 11 స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఏడు చోట్ల ఎంఐఎం, ఒక నియోజకవర్గంలో బీజేపీ, ఐదు చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. గ్రేటర్ పరిధిలోని ఐదు ఎంపీ స్థానాలకుగాను నాలుగు బీజేపీ, ఒకటి ఎంఐఎంకు దక్కాయి. కౌన్సిల్‌లో బలాబలాల నేపథ్యంలో బీఆర్ఎస్ ఒంటరిగా అవిశ్వాసం పెట్టే అవకాశం లేదని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లకు విప్ జారీ చేసినా.. ఆ పార్టీ సభ్యుల సంఖ్య 80కి మించదు. ఈ నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది తేలాల్సి ఉంది.



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

బుధవారం, జనవరి 22, 2025




### అతిపురాతన శివాలయ అభివృద్ధి

## భూమి కొనుగోలుకు విరాళం



ఇబ్రహీంపట్నం జనవరి 21 (ప్రజా కలం ప్రతినిధి )

మండలం లోని వేములకుర్తి గ్రామంలో దాదాపు 3 వందల సవత్సరల అతిపురతన హరహర మహదేవుని శివలయం వద్ద భుమి కోనుగోలు కు వేములకుర్తి గ్రామనికీ చెందిన అలాయల కమిటీ ఉపాధ్యక్షుడు కోటగిరి శ్రీనివాస్ – కావ్య దంపతులు మంగళవారం1 గుంట భుమి కోసం రుపాయలు 30 వేలు అలాయలకమిటి అధ్యక్షుడు బర్మ మల్లయ్య కు,కమిటీ సభ్యులకు అందచేశారు. ఈకార్యక్రమంలో కోశాధికారి గుడ్ల శ్రీకాంత్, ముఖ్య సలహదారు రాధరపు దేవదాస్,సున్నం భుమన్న, కత్రోజ్ సాయికృష్ణ,పాతర్ల రెడ్డి, బుక్య దత్తద్రీ అలయకమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి21(ప్రజా కలం)ప్రతి ఒక్కరు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గించవచ్చని జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో జగిత్యాల జిల్లా డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్ రోడ్డు భద్రత, ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ప్రమాదాలపై తగు జాగ్రత్తలపై ప్రజలకు అర్థమయ్యే పద్ధతిలో వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు వారి పాటలతో ప్రజలను చైతన్యపరిచారు. కార్యక్రమంలో కళాకారులు రాగుల పరుశురాం గౌడ్, ఎముడాల మైపాల్, రాజేందర్, పంచరి ప్రవీణ్, భోగే అశోక్, రమేశ్, పోచయ్య, రాజ్ కుమార్, రమ్య, రాజేశ్వరి పాల్గొన్నారు.

## మంచి క్రమశిక్షణకు స్కౌట్స్ అండ్ గైడ్స్

### అక్షర హైస్కూల్లో భారత్ స్కౌట్స్ గైడ్స్ ప్రారంభోత్సవ వేడుకలు



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 21 (ప్రజా కలం) ప్రతి విద్యార్థి మంచి క్రమశిక్షణ అలవర్చుకునేందుకు స్కౌట్ సైడ్ గైడ్స్ శిక్షణ ఇస్తుందని మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.మెట్ పల్లి బస్ డిపో వద్ద గల అక్షర హైస్కూల్లో భారత్ స్కౌట్స్, గైడెన్స్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు క్రమశిక్షణతో, నీతి నిజాయితీతో విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజంలో మంచి పౌరులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ భారత్ స్కౌట్స్, గైడెన్స్ ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయమని అందరు విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. కరస్పాండెంట్ కొత్తూరు శ్రీనివాస్ మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్ స్థాయిలో స్కౌట్స్, గైడెన్స్ ప్రారంభించిన మొదటి పాఠశాలగా నిలిచిందని అన్నారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడెన్స్ లో సభ్యత్వం తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయిలకు ఎదగాలని విలువైన సూచనలు విద్యార్థులకు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్, జిల్లా స్కౌట్ అధికారులు మధుసూదన్, వినోద్, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 21 (ప్రజా కలం) పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో సెల్ టవర్ కట్టడాన్ని నిలిపివేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక స్థానిక కాలనీవాసులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల



సంజయ్, మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యనారాయణ కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సెల్ టవర్ ద్వారా పరిసరాల ఇండ్లలో ఉన్న కుటుంబ సభ్యులకు రేడియేషన్ ద్వారా అనారోగ్యానికి గురవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లెందుల శ్రీనివాస్ గుంటుక గంగాధర్ రాంపెల్లి నాగభూషణం, బొమ్మ కంటి గోపి, గణేశ్, రవి, సురేశ్, విజయ్, శ్రీరాములు గౌడ్, పరంధాం తదితరులు పాల్గొన్నారు.

## పనులు సత్వరమే పూర్తి చేయాలి

### - కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 21 (ప్రజా కలం) మున్సిపల్ పరిధిలో చేపట్టిన మిగులు పనులు వెంటనే పూర్తి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మంగళవారం మెట్ పల్లి మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు.మెట్ పల్లి కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది. ఈ సాధారణ సమావేశంలో కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సాధారణ సమావేశంలో 40 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ పనుల నిర్వహణ కొరకు పారిశుద్ధ్య సిబ్బందికి కొత్త గ్లాజులు, అప్రన్ లు, పనిముట్లు కొనుగోలు చేయుట, దోమల నివారణ కొరకు ఫాగ్ ఆయిల్, క్రిమి కీటకాల నివారణ కొరకు టీమో పాస్ ను కొనుగోలు చేయుట, పారిశుద్ధ్య వాహనాల మైనర్ రిపేర్ చేయుట, స్ట్రీట్ లైట్ నిర్వహణ కొరకు అవసరమయ్యే సామాగ్రి కొనుగోలు చేయుటకు తీర్మానాలు చేశారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు, గోధూర్ రోడ్డు నుండి డంపింగ్ యార్డ్ వరకు సిసి రోడ్ నిర్మాణం చేయుటకు




వార్డు సభ్యులందరూ ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ ఐదో వార్డు అరపేట మ్యాన్ హోల్స్ పూర్తి చేయాలని, ఆరో వార్డులో కొత్తవి వీధిలైట్లు ఏర్పాటు చేయగలరని సూచించారు. 12వ వార్డు కౌన్సిలర్ ఫర్దానా బేగం మాట్లాడుతూ మాంసం విక్రయదారులు తప్పకుండా వెటర్నిటీ డాక్టర్ సర్టిఫికేట్ ధ్రువీకరణ పొందిన తరువాత మాత్రమే మాంసం విక్రయాలు చేపట్టాలని అన్నారు. ఎమ్మెల్యే అన్ని వార్డులలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సాధారణ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖరరావు, గౌరవ కౌన్సిలర్స్, కొ ఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ కమిషనర్ గారు వివిధ శాఖలకు చెందిన అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారిపై ఆగిపోయిన బియ్యం దందా వాహనం

కాల్వ శ్రీరాంపూర్,జనవరి21:(ప్రజాకలం ప్రతినిధి)మండలంలో రేషన్ బియ్యం మాఫియా దందా రోజు రోజుకు ఎంత పెట్రేగిపోతుంది అనడానికి ఈ వాహనం ఒక మచ్చుతునకగా మిగిలింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వంగపేట (బూరుగుపల్లి) గ్రామ సమీపంలో గల శ్రీరాంపూర్ నుండి పెద్దపల్లి కి వెళ్లే రహదారిపై ఓ బులోరో



వాహనం ఆగి ఉండడం,వాహనం పక్కకు పడిపోయి ఉన్న బియ్యాన్ని చూస్తే రేషన్ బియ్యంల దర్శనమీయడం పలు అనుమానాలకు దారితీస్తుంది.సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రేషన్ బియ్యం తరలిస్తున్నా తరుణంలో వాహనం చెడిపోవడంతో మరో వాహనంలోకి తరలిస్తున్న క్రమంలో బియ్యం పడి ఉంటాయని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే మండలంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతున్న బియ్యం దందా మాఫియా ఇలా కొన్ని సందర్భాల్లో దర్శనమిస్తూ ఉండడంతో రేషన్ బియ్యం దందా మాఫియా ఎంత జోరుగా సాగుతుందో చెప్పనక్కర్లేదు.బియ్యం మాఫియా చిలరేగిపోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకుండా చూడడం విడ్డూరంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. అసలు అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో తాత్పర్యమేమిటో తెలియడం లేదని,బియ్యం దందా నడుస్తున్న చూసి చూడనట్టు వ్యవహ రించడం అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు.అధికారుల అలసత్వం గుర్తించి,జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని అక్రమ బియ్యం దందా కు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

## పరిపూర్ణ పద్ధతిలో ప్రభుత్వ పథకాల అమలు

### - జిల్లా కలెక్టర్ కోయ - లబ్ధిదారుల జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

### - జూలపల్లి మండలం చీమల పేట గ్రామ గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే

పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను అర్హులందరికీ సాచురేషన్ పద్ధతిలో అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో 4 నూతన కార్యాక్రమాల అమలు పై నిర్వహించిన గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న 4 కార్యక్రమాలను అర్హులైన లబ్దిదారులకు సాచురేషన్ పద్ధతిలో పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు.రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యమైన పూర్తి భూమి ఎకరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో రైతు రుణమాఫీ జరిగిన రైతులు,సన్న రకం పంటకు బోనస్ వచ్చిన రైతుల వివరాలను సైతం అంటించామని అన్నారు.చీమల పేట గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ భూమి లేని 24 రైతు కుటుంబాలను గుర్తించామని, వీరికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో జమ చేయడం జరుగుతుందని,దీనికి సంబంధించి జాబితా గ్రామంలో ప్రదర్శించామని,ఏదైనా అభ్యంతరాలు ఉన్నా,ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు.2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు,మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి గ్రామంలో 66 మంది రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని,ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని,రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజా పాలనలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్న 151,ఇండ్ల స్థలం లేని 13మాది అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు.

**పేదల పై ఎటువంటి భారం వేయకుండా సంక్షేమ కార్యక్రమాలు-ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు







ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల కు పెంపు,గృహ జ్యోతి,500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి 4 కొత్త కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని,అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన కార్యక్రమాలు అమలుకు కార్యాచరణ చేపట్టామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.పేదల పై ఎటువంటి భారం వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.గతంలో వడ్ల అమ్ముకునే సమయంలో రైస్ మిల్లర్ల వద్ద కటింగ్ సమస్యలు ఉండేవని,కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసి 48 గంటలలో రైతుల ఖాతాలో నిధులు జమ చేసామని అన్నారు.వానాకాలం పంటలో సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందజేశామని అన్నారు.గతంలో పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని మోసం చేసినప్పటికీ,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. రైతు కూలీల గురించి ఆలోచించి ప్రభుత్వం రెండు విడత లలో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. చీమల పేట గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులకు తప్ప మిగిలిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు.చీమల పేట గ్రామంలో 200 పై చిలుకు రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్,మండల ప్రత్యేక అధికారి శంకర్,మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి,ఎంపిడిఓ, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కోల్ కత్తా ఘటన తీర్పుపై వైద్యుల హర్షం

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 21 (ప్రజా కలం)కోల్ కత్తా సంఘటనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఐఎంఏ మెట్ పల్లి నూతన అధ్యక్షులుగా డాక్టర్ జె గంగాసాగర్ మాట్లాడుతూ కోల్ కత్తా లో వైద్యురాలిపై రేప్ హత్య కేసులో పై జీవిత ఖైదు శిక్ష వేయడం ఐఎంఏ తరపున హర్షం వ్యక్తం చేశారు. అయితే అనుమానితులుగా కొందరు



వ్యక్తులు ఉన్నారని వారికి కూడా తగిన శిక్ష విధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ పి రవి, ట్రెజరర్ నిర్మల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అమరేశ్వర్,సంయుక్త కార్యదర్శి రమేష్ రెడ్డి, ఐఎంఏ మహిళ ప్రతినిధిగా డాక్టర్ రాజ్యలక్ష్మి, స్టేట్ కౌన్సిల్ నెంబర్ జాకబ్ కిరణ్ కుమార్, సెంటర్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ త్రిలోక్ కుమార్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ సాయి కృష్ణ ,డాక్టర్ సాగర్ పటేల్, డాక్టర్ సదానందం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

## మోటివేషన్ తరగతులు



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 21 (ప్రజా కలం) పటణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు విద్యార్థులకు ప్రత్యేకంగా మోటివేషన్ తరగతులను మంగళవారం నిర్వహించారు. ఈ తరగతులకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఖమ్మం,వరంగల్ నుండి అడ్డిగ శ్రీనివాస్ ఎం ఎస్ సి. పి హెచ్ డి సైకాలజీ. అంతర్జాతీయ సైకాలజీ నిపుణులు విచ్చేసి పాఠశాలలోని విద్యార్థులకు మోటివేషన్ తరగతులు తీసుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రతిరోజు నిర్వహించవలసిన కార్యక్రమాలు విద్య మరియు ఇతర కార్యాలు ఇలా నిర్వహించాలి,ఎలా ప్రవర్తించాలి, పాఠశాలలో ఎలా ఉండాలి పరీక్షలకు ఎలా సంసిద్ధులు కావాలి. తోటి విద్యార్థులతో తల్లిదండ్రులతో గురువులతో ఎలా ప్రవర్తించాలి. అడగడం,వినడం, అనుసరించడం గురించి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే విధంగా వివరించారు.అనతరం నిపుణులను ఉపాధ్యాయులు చాలువతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్ 24 గంటలలో పొందవచ్చు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం ప్రతినిధి)

సదరన్ సర్టిఫికెట్ కేవలం 24 గంటల్లో పొందవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు క్యాంపుకు హాజరైన తరువాత జారీ చేసే సదరం సర్టిఫికెట్ గతంలో రోజుల తరబడి



సమయం పట్టేదని,ఇక నుంచి కేవలం 24 గంటల వ్యవధిలో జారీచేసి అందించడం జరుగుతుందని,ఈ ధ్రపత్రాలను కలెక్టరేట్లోని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో 24 గంటల తర్వాత పొందవచ్చని ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## క్రికెట్ క్రీడాకారులకు బహుమతులు అందజేత

రుద్రంగి, జనవరి 21, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని అంబెడ్కర్ యూత్ ఆధ్వర్యంలో రుద్రంగి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టౌర్నమెంట్ ను నిర్వహించారు. గత 3 రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ టౌర్నమెంట్ ముగియగా ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ.. తాము క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహించడానికి సహకరించి బహుమతులను స్పాన్సర్ చేసిన బీసీసెల్ అధ్యక్షుడు గండి నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతి క్రీడాకారులకు బహుమతులను అందజేసి మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని తెలిపారు. యువత చేడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపట్ల ఆసక్తి చూపాలని అన్నారు. యువత ప్రతి క్రీడలో నైపుణ్యం పెంచుకొని రాష్ట్ర జిల్లా స్థాయి క్రీడల్లో రాణించి మండలానికి మంచి గుర్తింపు తీసుకురావలని, క్రీడాకారులకు అన్ని రకాలుగా సహకరిస్తామని, అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇప్ప మహేష్, గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి నాయకులు ఎర్రం గంగనర్సయ్య, అక్కినపెల్లి శ్రీనివాస్, కట్కూరి దాసు, సుంచు అనిల్, సింగారపు గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాతో యుద్ధం

సోషల్‌మీడియా చెడ్డదేం కాదు.. అలాగని మంచిది కూడా కాదు. వివాదాలు ముదిరి విద్వేషం పెరిగి ఆలోచనలను తొక్కేసి లక్ష్యాలను వెనక్కి నెట్టేసి అన్నట్లుగా సోషల్‌మీడియా తీరు ఇప్పుడు కనిపిస్తుంది. చాలా మంది ఎప్పుడూ ఎవరో ఒకరి మీద విద్వేషంతో ఊగిపోతున్నారు. ముఖ్యంగా సినిమా హీరోల అభిమానుల విషయంలో మరీ ఎక్కువైంది. తమ హీరో సినిమా రిలీజైతే ఒకలా వేరొక హీరో సినిమా రిలీజైతే మరొకలా రెచ్చిపోతున్నారు. ఓ దరిద్రపు ట్రెండ్ స్టార్ట్ చేశారు. ఎలాగైనా వేరే హీరోల సినిమాలు ఫ్లాఫ్ చేయాలని కంకణం కట్టుకుని తిరుగుతున్నారు. ట్రోలింగ్ చేయడానికి, ఎదుటి వారిని కించపరచడానికి సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. గుంటూరు కారం నుంచి ఇప్పుడు గేమ్‌ఛేంజర్ వరకు అదే జరిగింది. సినిమాని తొక్కేయాలని కొందరు యాంటీ ఫ్యాన్స్ రచ్చ చేశారు. నెగిటివ్ రివ్యూలు ప్రచారం చేశారు. వీడియో లింక్‌లు ఇచ్చేశారు. నార్త్, ఓవర్సీస్‌లో థియేటర్లు ఖాళీగా ఉన్నాయంటూ ట్రోలింగ్ చేశారు.గేమ్ ఛేంజర్ ఫస్ట్ డే కలెక్షన్ల పోస్టర్ మీద జరిగిన రచ్చ అంతా ఇంతా కాదు. దీంతో మళ్లీ గేమ్ ఛేంజర్ కలెక్షన్ పోస్టర్లను మూవీ యూనిట్ రిలీజ్ చేయలేదు. ఎవరు చేస్తున్నారో, ఎలా చేస్తున్నారో కానీ గేమ్‌ఛేంజర్ మొదటి నుంచి టార్గెట్‌గానే కనిపించింది. ట్రైలర్ రిలీజ్ చేసినప్పుడే ఓ తప్పుడు వీడియోను వైరల్ చేశారు. థియేటర్‌లో హీరో ట్రైలర్ ఈవెంట్ కు అక్కడ జనాలు లేరని, మూలన కూర్చుని బాధపడుతున్నట్టుగా వీడియో ఒకటి షేర్ చేసి ట్రోలింగ్ చేశారు. నిజమా అబద్ధమా అని తెలుసుకోకుండా, చూసుకోకుండా వైరల్ చేసేశారు. ఇలాంటి నెగిటివ్ ట్రోలింగ్ మధ్య ఆ మూవీ వచ్చింది. రిలీజ్ తర్వాత కూడా అదే నెగిటివ్ ట్రెండ్ కంటిన్యూ అయింది.పరిణామాలపై మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడిన మాటలు ఇప్పుడు ప్రతీ ఒక్కరిని కదలిస్తున్నాయ్. ట్రోలింగ్ సినిమాను చంపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. నెగిటివ్ ట్రోల్స్ వల్ల తెలుగు సినిమా ఇండస్ట్రీ పరువు పోతుందని దయచేసి ఇది మానుకోవాలని సూచించాడు. తెలుగు సినిమా ట్రోలింగ్ చూస్తుంటే భయంగా ఉందని అదే సమయంలో సిగ్గుగా ఉందని తమన్ ఆవేదన వ్యక్తం చేయగా అతని మాటలు తనను కదిలించాయని చిరంజీవి ట్వీట్ చేశారు. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామాజిక సమస్య ఏదైనా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం అవతలి వ్యక్తుల మీద ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలని సూచించారు. మాటలు ఫ్రీనే అని ఐతే అవి ప్రేరేపించగలవని, ఆ మాటలే నాశనం చేయగలవని ఇందులో మీరు ఏమి చేయాలనుకుంటున్నారో ఎంచుకోండి అంటూ రాసుకొచ్చారు. దీంతో ఇప్పుడు ట్రోలింగ్ వ్యవహారం మళ్లీ తెరమీదకు వచ్చింది.సోషల్‌మీడియా వాడకం పెరిగిపోయాక దిక్కుమాలిన దరిద్రాలన్నీ మొదలయ్యాయ్. ఏ హీరో సినిమా అయినా అందరి ఫ్యాన్స్ కలిసి ఎంజాయ్ చేసే వాళ్లు ఒకప్పుడు. అలాంటిది ఇప్పుడు తమ హీరోనే గొప్ప అని అర్థం లేని యుద్ధానికి దిగుతున్నారు. అక్కడితో ఆగుతున్నారా అంటే ఓవరాల్‌గా సినిమాను చంపేస్తున్నారు. ఇప్పుడు గేమ్ ఛేంజర్ అని మాత్రమే కాదు. గతంలో చాలా మంది హీరోల విషయంలో ఇదే జరిగింది. ఏం పాపం చేశా, ఎందుకిలా అంటూ కిరణ్ అబ్బవరంలాంటి వాళ్లు స్టేజీ మీదే ఎమోషనల్ అయ్యారు. మరికొందరు అయితే నెక్ట్స్ సినిమా ఒప్పుకునేందుకు కూడా ఆలోచిస్తున్నారు. హీరోల మనోధైర్యాన్ని ట్రోలింగ్ ఇంతలా దెబ్బతీస్తోంది. ఆ హీరో అంటూ వాడు ఈ హీరో అంటూ వీడు ఎవడికి వాడు హీరో పేరు చెప్పుకొని విలన్‌గా మారుతున్నాడు. సినిమా ప్రాణం తీస్తున్నారు. దీంతో ఈ ఫ్యాన్ వార్ నిర్మాతలకు ప్రాణసంకటంగా మారుతున్న పరిస్థితి. తమ అభిమాన హీరో కోసం ఫ్యాన్స్ మిగిలిన హీరోలపై విషం చిమ్ముతూ చేస్తున్న ప్రచారంతో కొన్ని సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బోల్తాపడుతున్న పరిస్థితి. అసలే ఓటీటీ కాలం ప్రేక్షకుడిని థియేటర్‌కు తీసుకురావడమే గగనం అయింది. అలాంటిది ఈ నెగిటివ్ ట్రోలింగ్ థియేటర్‌కు వెళ్లాలన్న కోరికలను కూడా చంపేస్తోంది. ఇండస్ట్రీ మీద ఎఫెక్ట్ చూపిస్తోంది.ఒకసారి ఒక హీరో సినిమాపై మరో హీరో అభిమానులు నెగెటివిటీ ప్రచారం చేస్తే ఆ హీరో వంతు వచ్చినప్పుడు తాము అదే చేస్తామని వార్నింగ్ ఇస్తున్నారు. సినిమా అలా రిలీజ్ అవగానే ఇలా నెగిటివ్ ట్రోలింగ్ స్టార్ట్ చేస్తున్నారు. వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. నెగిటివ్ రివ్యూలు ఇస్తున్నారు. ఇలా ఫ్యాన్ వార్‌తో టాలీవుడ్‌లో నాన్సెన్స్ ఎక్కువైపోయింది. తెలుగు సినిమా గురించి ప్రపంచం మాట్లాడుకుంటున్న సమయంలో మన పరువు మనమే తీసుకున్నట్లు అవుతోంది. తమన్ చెప్పింది అదే. అర్థం చేసుకోండని చిరు సూచించింది కూడా అదే. గేమ్ ఛేంజర్ మూవీ విషయంలోనే కాదు గతంలో చాలాసార్లు ఇలానే జరిగింది. ఈ టార్చర్ తట్టుకోలేక కొందరు దర్శకులు, హీరోలు పోలీస్‌స్టేషన్ మెట్లు కూడా ఎక్కారు.థియేటర్‌కు ప్రేక్షకుడిని తీసుకురావడమే ఇబ్బందిగా మారుతున్న సమయంలో ఇండస్ట్రీని ఈ ట్రోలింగ్ మరింత దెబ్బతీస్తోంది. ఫ్యాన్ వార్ అనేది ఓవరాల్‌గా ఇండస్ట్రీకే సవాల్‌గా మారింది. పరిస్థితి ఇలానే కొనసాగితే సినిమా ఇండస్ట్రీ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్స్‌ను అభిమానం పేరుతో కొందరు అడ్డగోలుగా వాడేస్తున్నారు. తమ హీరోను హైలైట్ చేస్తూ ఇంకో హీరోను టార్గెట్ చేస్తున్నారు. ఫ్యాన్ వార్‌కు తెరతీస్తున్నారు. ఒకరకంగా కోలీవుడ్ కల్చర్‌ను టాలీవుడ్‌లోనూ తీసుకువస్తున్నారు. ఇది నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది. తమన్ ఆవేదన కూడా అదే. ఇకపై సినిమా అవకాశాలు వస్తాయో రావో కూడా అర్థం కావడం లేదు అన్నాడంటే ట్రోలింగ్ మధ్య ఇండస్ట్రీ ఎంతలా నలిగిపోతుందో అర్థం చేసుకోవచ్చుఓ స్టార్ హీరో సినిమాకు ఎంత పాటిజివిటీ కనిపిస్తుందో అంతే స్థాయిలో నెగెటివిటీ వస్తుంది. ఒక్కసారిగా యాంటీ ఫ్యాన్స్ అంతా కలిసి మూవీని ట్రోలింగ్ స్టార్ చేస్తే ఎలా ఉంటుంది అనడానికి గేమ్ ఛేంజర్ బెస్ట్ ఎగ్జాంపుల్. మొదటిరోజే ఊఆ ప్రింట్‌తో సినిమాను లీక్ చేసి పడేశారు. థియేటర్‌లోనే ట్రోలింగ్ వీడియోలు, రీల్ వీడియోలు చేస్తున్నారు. పని గట్టుకుని మరీ పాతాళంలోకి తొక్కేయాలని చూస్తున్నట్లు కనిపించింది. ఇప్పుడు గేమ్‌ఛేంజర్ మాత్రమే కాదు గతంలో చాలామంది హీరోలు ఈ ట్రోలింగ్ బారిన పడ్డారు. దేవర మూవీ మీద కూడా నెగిటివ్ ట్రెండ్ చేసారు. మహేష్ బాబు గుంటూరు కారం కూడా ట్రోలింగ్ బాధిత సినిమానే. కానీ చివరకు బాక్సాఫీస్ దగ్గర పర్వాలేదనిపించుకుంది. విజయ్ దేవరకొండ ఫ్యామిలీస్టార్ అయితే ట్రోలింగ్‌లో కొట్టుకుపోయింది.ప్రస్తుతం బాక్సాఫీస్ రెస్పాన్స్ కంటే సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్‌తోనే సినిమా రిజల్ట్స్ డిసైడ్ అవుతున్నాయ్. ఒక సినిమా రిలీజ్ చేస్తున్నారంటే ప్రమోషన్స్ ఎలా ఉండాలని ప్లాన్ చేసుకునే వాళ్లు ఇప్పటివరకు. ఇప్పుడు సీన్ మారిపోయింది. నెగిటివ్ ట్రెండ్‌ను ఎలా కంట్రోల్ చేయాలి, ట్రోలింగ్ ఎలా ఆపాలన్నది నిర్మాతలకు తలపోటుగా మారింది. ఇప్పుడున్న సోషల్ మీడియా కాలంలో నెగెటివిటీని దాటుకొని సినిమా నిలబడటం అంటే మామూలు విషయం కాదు. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా సరే ఈ ట్రోలింగ్‌ను దాటుకుని సినిమాను నిలబెట్టుకోవాల్సి ఉంటుంది. ఇష్టమైన హీరోను మరీ ప్రేమించే ఫ్యాన్స్ మిగిలిన హీరోలపై అసహ్యం కలిగించే కామెంట్స్ చేస్తున్నారు. దీంతో జనరల్ ఆడియన్స్ ఇన్‌ఫ్లూయెన్స్ అవుతున్నారు. అంతే కాదు ఆ సినిమాలు చూడ్డానికి కూడా ముందుకు రావడం లేదు. ఇది ఓవరాల్‌గా సినిమా కలెక్షన్లు, రిజల్ట్ మీద ఎఫెక్ట్ చూపిస్తోంది. ఫ్యాన్ వార్ కంట్రోల్‌లో ఉండాలంటే హీరోలు బాధ్యత తీసుకోవాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఒకరి సినిమా ఈవెంట్లకు, ప్రోగ్రామ్‌లకు మరొక హీరో రావడం, ఇలా తామంతా ఒకటే అనే విషయాన్ని హీరోలు ప్రేక్షకుల్లోకి తరుచూ తీసుకెళ్తే ఫ్యాన్స్ మధ్య విభేదాలు తగ్గే అవకాశాలు ఉంటాయని, ఫ్యాన్ వార్‌కు బ్రేక్ పడుతుందని, దీంతో నెగిటివ్ ట్రోలింగ్ కూడా కంట్రోల్ అవుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్

## నేడు రుద్రంగిలో రాష్ట్ర మంత్రుల పర్యటన : హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్



రుద్రంగి, జనవరి 21, (ప్రజాకలం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో పర్యటించనున్నారు. ఈ నేపద్యంలో హెలిప్యాడ్ స్థలాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి లు కలిసి మంగళవారం పరిశీలించారు. గ్రామ సభలు ప్రారంభం, అలాగే జగిత్యాల జిల్లా కథలపూర్ మండలంలోని కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ ను మంత్రులు సందర్శించనున్నరు.



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

### - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి 21 (ప్రజా కలం) రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలో జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ పాల్గొన్నారు. మంగళవారం మేడిపల్లి మండలంలో దమ్మన్నపేట గ్రామం, కోరుట్ల పట్టణంలోని 2 వార్డ్ లో జరుగుతున్న గ్రామ సభలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.అలాగే అర్హులైన పేదవారికి ఏర్పాటు చేసిన గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే గ్రామ సభలలో 4 పథకాలకు ద్వారా ఎంపిక చేయబడిన అర్హుల జాబితా గ్రామ సభలు అర్హుల పేర్లను ప్రవేశపెట్టారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాల ద్వారా అధికారులందరూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులను జాబితా గ్రామసభలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. గ్రామసభ ఆమోదంతో అర్హత పొందిన వారికి ఈ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు.ఇంకా లిస్టులో ఈ గ్రామంలో పేర్లు రాని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఆత్మీయ భరోసాలు పథకాలు గ్రామసభలు ద్వారా ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతినిరుపేదలకు ప్రతి పథకాన్ని అందజేస్తుందని అధికారులందరూ క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రతి పథకానికి వర్తింపజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో, జివాకార్ రెడ్డి ఎమ్మార్వో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పంచుతాయి

### - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



మెట్ పల్లి :(కోరుట్ల) జనవరి 21 (ప్రజా కలం)క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పంచుతాయని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ ప్రారంభోత్సవంలో జువ్వాడి నర్సింగ్ రావు తో జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ పాల్గొన్నారు.మంగళవారం కోరుట్ల పట్టణంలో కాలేజీ గ్రౌండ్లో నిర్వహిస్తున్న మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు మెమోరియల్ కోరుట్ల ప్రైమర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవంలో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.గత ఐదు సంవత్సరాలుగా కోరుట్ల పట్టణంలో ఐపీఎల్ తరహా కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ కోరుట్ల క్రికెట్ క్లబ్ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 25 రోజులు జరగనున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ 12 జట్లు పోటీ పడుతున్నాయని తెలిపారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ యువత ఆరోగ్యం కాపాడుకోవడానికి, స్నేహం పెంపొందించుకోవడానికి క్రీడలే ముఖ్యం అని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాముఖ్యతనిచ్చి యంగ్ ఇండియన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ని హైదరాబాద్ లో స్థాపించడం జరిగిందన్నారు.అలాగే జిల్లాలలో కూడా క్రీడలను ప్రోత్సహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. కోరుట్లలో స్వచ్ఛందంగా క్రీడలను ప్రోత్సహిస్తూ టోర్నమెంట్లు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఇలాంటి టోర్నమెంట్లు మరిన్ని గ్రామీణ పట్టణాల్లో నిర్వహించాలని సూచించారు. కోరుట్లలో క్రీడల కోసం అవసరమైన సౌకర్యాలని, భూములను పరిశీలించి కేటాయిస్తాం అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో జివాకర్ రెడ్డి, మెట్ పెల్లి డి.ఎస్.పి, రాములు, క్రికెట్ స్పోర్ట్స్ యాజమాన్యం క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నాసో ఒలింపియాడ్ లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ

### - 9 మంది గాయత్రి విద్యార్థులకు గోల్డ్ మెడల్స్




పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

నాసో ఒలింపియాడ్స్‌లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.ఇటీవల నిర్వహించిన నాసో ఒలింపియాడ్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థులు కర్ర రుహిక,అల్లెంకి మహాలక్ష్మి,నూర్ ఫాతిమా,ఎన్.హరిణి, ఎన్.శ్రీహిత,7వ తరగతి ఎ.సాత్విక్ తేజ,ఎం.మన్విత్,ఎ.హవిష్ జై,6 వ తరగతి కె.వర్షిక గోల్డ్ మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలు పొందినట్లు వెల్లడించారు.అలాగే 5వ తరగతి విద్యార్థులు ఎస్.అక్షయ,కె.శివ స్వరూప్,ఎస్.యశస్వి లు ప్రశంసా పత్రాలు పొంది లెవల్ -2 కి ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్ లో రాయబోయే వివిధ పోటీ పరీక్షల పట్ల పిల్లల్లో ఇప్పటినుండే అవగాహన కల్పించి,వారికి పోటీ పరీక్షల పట్ల భయాన్ని తొలగించి వారు బాగా రాణించేలా ప్రోత్సహించాలనే ఆలోచనతో పాఠశాల నుండి వివిధ ఒలింపియాడ్ పరీక్షలు రాయిస్తున్నట్లు తెలిపారు.మా కృషికి,ప్రోత్సాహానికి మా విద్యార్థులు సాధిస్తున్న ఈ పతకాలే నిదర్శనం అని అన్నారు.అనంతరం ఆయన లెవల్ -2 కి అర్హత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయులను అభినందించి,విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్పీఎఫ్ జిల్లా అధ్యక్షునిగా కుమార స్వామి




పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకవం జిల్లాప్రతినిధి) రాయల్ పీపుల్స్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షునిగా,తెలంగాణ రాష్ట్ర జేఏసీ సభ్యునిగా రేండ్ల కుమార స్వామి పటేల్ ను నియామించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమలశెట్టి రెడ్డి శేఖర్ తెలిపారు. ఈమేరకు మంగళవారం నియామక పత్రం అందజేశారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన చెందిన రేండ్ల కుమారస్వామి పటేల్ ను దక్షిణ భారతదేశం లోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలలోని బలిజ,కాపు,తెలగ,ఒంటరి రైతుల సమస్యల పరిష్కారానికి,వారి వ్యాపార అభివృద్ధికి,యువత ఉపాధి అవకాశాలకు,వారి ఐక్యతకు పనిచేస్తున్న ఆర్పీఎఫ్ తెలంగాణలోని మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయనకు సూచించారు. తన నియామకానికి సహకరించిన రాయల్ పీపుల్స్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమలశెట్టి రెడ్డి శేఖర్ కు కుమార స్వామి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ తెలంగాణలోని మున్నూరు కాపులను రాజకీయంగా చైతన్య పరచడానికి ఈ సంస్థ పనిచేస్తుందని, సమాజంలోని పలువురి సహకారంతో రాజకీయ సేవలో ఉన్నవారిని ప్రోత్సహిస్తున్న ఈ సంస్థ ద్వారా సంస్థ నియమ నిబంధనలకు లోబడి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

## ప్రజాకలం తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై ఆర్ ఉమా సాగర్

### - ఎంఈఓ గుండేటి రామచంద్రం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ




ఎండపల్లి, జనవరి 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో మంగళవారం రోజున ఎస్సై ఆర్ ఉమాసాగర్ ప్రజా కలం తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు అలాగే ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత




పాఠశాల లో ఎండపల్లి ఎంఈఓ గుండేటి రామచంద్రం ఆధ్వర్యంలో గుల్లకోట పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఇనుగుర్తి మునిందర్ కలిసి ప్రజా కలం తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఎంఈఓ గుండేటి రామచంద్ర మాట్లాడుతూ ప్రజల సమస్యలు గాని పాఠశాలల సమస్యలు ప్రభుత్వానికి తెలియపరిచే విధంగా ప్రజా కలం తెలుగు దినపత్రిక ముందు వరుస లో పని చేస్తుందని ఎంఈఓ గుండేటి రామచంద్రం తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఇనుగుర్తి మునిందర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిహెచ్ రాజ్యలక్ష్మి పులి సరస్వతి పి శారద శనిగరపు రవి జి శ్రీనివాస్ ఎల్ రమేష్ భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం పంపించిన దుబాయ్ స్నేహితులు

ఎండపల్లి, జనవరి 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎనగందుల నగేష్ (30) సంవత్సరాలు బతుకు దెరువుకోసం దుబాయ్ వెళ్లి దురదృష్ట వశాత్తు ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా మృతుని తోటి దుబాయ్ మిత్రులు ఉప్పులేటి రమేష్, మల్యాల మణిరత్నం, మాసం నరేష్, ప్రవీణ్, అనిల్, మహేందర్, సాగర్, అయూబ్, శ్రీనివాస్, సాయి కుమార్, ప్రశాంత్ లు మిత్రుడు నగేష్ కుటుంబానికి ఆసరాగా అండగా ఉండాలనే ఉద్దేశంతో 24 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు దుబాయ్ నుంచి పంపివ్వడం జరిగింది. ఇట్టి ఆర్థిక సహాయ నగదును జగదేవ్ పేట బచ్చలస్వామి, చెన్న శ్రీనివాస్, సుమన్, శైలేందర్, బొత్తస్వామి తదితరులు సోమవారం రోజున నగేష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. కొడుకును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయం రూపంలో ప్రగాఢ సానుభూతి తెలిపిన మిత్రబృందానికి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మూడు వార్డులో ప్రజా పాలన సదస్సులు



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 21 (ప్రజా కలం) పట్టణంలోని 15, 16, 25వ వార్డ్ లలో మంగళవారం అధికారులు వార్డ్ సభలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు లు జారీ చేయుట కార్యక్రమాలకు సంభందించి పట్టణంలోని అన్ని వార్డ్ లలో వార్డ్ సభలు ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు.ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలోని 15 , 16, 25వ వార్డ్ లలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన వంటి పథకాలకు సంభందించి లబ్ధిదారుల ఎంపిక కొరకు ప్రభుత్వం నుండి వచ్చిన దరఖాస్తుల జాబితా నుండి అర్హులైన వారిని గుర్తించి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆయా వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్లకు, కొత్త రేషన్ కార్డుల జారీ కొరకు ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను 15,16, 25వ వార్డ్ లలో వార్డ్ సభలను ఏర్పాటు చేశారు. వార్డ్ సభ కార్యక్రమాలలో కమిషనర్ టి. మోహన్, స్పెషల్ ఆఫీసర్ డి ఐ ఈ ఓ బి. నారాయణ,15వ వార్డ్ కౌన్సిలర్ పిప్పరి లలిత,16వ వార్డ్ కౌన్సిలర్ వరలక్ష్మి, 25 వ వార్డ్ కౌన్సిలర్ మర్రి సహదేవ్, క్లస్టర్ ఆఫీసర్లు, వార్డ్ ఆఫీసర్స్, వార్డులోని ధర ఖాస్తుదారులు పాల్గొన్నారు.



## నాయకత్వ విలువలపై విద్యార్థులకు శిక్షణ..



గోదావరిఖని, జనవరి 21: (ప్రజా కలం ప్రతినిధి) లీడర్ తన కెడర్ కన్నా ముందుచూపు గలవాడై మార్గ నిర్దేశనం చేయగలగాలని ఇంపాక్ట్ ట్రైనర్స్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మేజిక్ రాజా, డాక్టర్ దేవి లక్ష్మీ నర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక మార్కండేయ కాలనీలోని రెయిన్ బో పాఠశాలలో డిసిప్లిన్ కమాండ్ ఫోర్స్ (డిసిఎఫ్) విద్యార్థులకు 'నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం ఎలా?' అనే అంశంపై శిక్షణనిచ్చారు. విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు నాయకుడు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని, తాను ముందు నడిచి తన అనుచరులను వెంట నడిపించాలన్నారు. సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండి అనుచరులలో స్ఫూర్తినింపాలన్నారు. ప్రతి పనికి ప్లాన్ బి ప్రణాళికను కూడా సిద్ధం చేసి పెట్టుకోవాలని, లేటరల్ థింకింగ్ కలిగి ఉండాలని, తన అనుచరుల అభిప్రాయాలను, అర్హతలను తెలుసుకుంటూ ఉండాలని, ఏ పనిని ఎవరికి అప్పగించాలో తెలిసి ఉండాలని సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పివిఎస్ అమరేందర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకట ఆదిత్య, వేణుగోపాల్, సర్వేశ్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత



మెట్ పల్లి: (ప్రతినిధి జనవరి 21 (ప్రజా కలం) శివారులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టుకున్నట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. గత కొంతకాలంగా నిజామాబాద్ కు చెందిన లారీ డ్రైవర్ షేక్ అజాం, లారీ ఓనర్ ఎండి ఆజామ్ లు ఈ ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు తెలిపారు ఈ మేరకు మంగళవారం నాడు తనిఖీలు చేపట్టగా ఈ తనిఖీలు అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడి కాగా లారీని పట్టుకొని ఎస్ఐ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసుకొని లారీని కోర్టుకు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేసి వాహనం కోర్టుకు అప్పగించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా స్పీడ్ బ్రేకర్ ని వేయించిన ఎస్సై ఆర్ ఉమాసాగర్



ఎండపల్లి, జనవరి 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండలం లో రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా మంగళవారం రోజున కిషన్ రావు పేట గ్రామం నుండి వచ్చే రోడ్డు రాయపట్నం టు కరీంనగర్ వెళ్ళు ఎన్ ఎస్ సెవెన్ కి కలిసే చోట వాహనాలు మెయిన్ రోడ్ పైకి అధిక వేగంతో వెళ్లకుండా వాహనదారులు వారి వేగాన్ని నియంత్రించేందుకు గాను స్పీడ్ బ్రేకర్ ని వేయించడం జరిగింది. వాహనదారులు ఎల్లప్పుడూ తగు జాగ్రత్తల తో వాహనదారులు ప్రయాణించాలని గ్రామస్థాయి లో ఉన్న రోడ్ల నుంచి మెయిన్ రోడ్ పైకి వెళ్లేటప్పుడు వాహనదారులు రోడ్డుకి ఇరువైపులా చూసుకొని తక్కువ వేగంతో వెళ్లగలరని ఎస్సై సూచించారు వాహనదారులు బండ్లను స్పీడు తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్ ని వేయించినట్లు ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.

## బీడి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ పోస్టర్లు విడుదల



మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి జనవరి 21 (ప్రజా కలం) బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికుల హక్కులు సంక్షేమ పథకాలు అమలు కొరకు బీడీ కార్మిక ప్రదర్శన కార్మిక క్షేత్రంలో ని కోరుట్లలో ఈనెల 30న జయప్రదం చేయాలని ఏఐటీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు పిలుపునిచ్చారు. మంగళవారం జగిత్యాల బీడీ కార్మిక సంఘం జిల్లా స్థాయి కౌన్సిల్ సమావేశం సి. ప్రభాకర్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో నేతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర రెండవ మహాసభలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోరుట్ల డివిజన్ కేంద్రంలో జరుగుతున్నందున అన్ని మండలాల నుండి భారీ సంఖ్యలో కార్మికులు రావాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై జీఎస్టీ రద్దు చేయాలని కనీస పెన్షన్ 5000 రూపాయలు అమలు చేయాలని పిఎఫ్ పొందిన బీడీ కార్మికులకు జీవనభృతిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత, ఉపాధ్యక్షులు చెన్న విశ్వనాథం,నేతలు మునుగురి హనుమంతు, ఎన్నం రాధా,వెన్న మహేష్,ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి ఎండి ముక్రం,గౌరవ అధ్యక్షులు ఎండి మౌలానా, ఏఐటీయూసీ నేతలు ఎండి ఉస్మాన్, రామిల్ల రాంబాబు, ఎం సాయి ఈశ్వరి,బాలే పద్మ,బేతి జ్యోతి,బొల్లె లక్ష్మీరాజం, ఎం కిరణ్,అందే వంశీకృష్ణ,సమీర్,సాంబార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దపల్లిలో మందకృష్ణ సదస్సు

పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఈ నెల 22న బుధవారం పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో జరగనున్న సదస్సును విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వహణ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్,కరీంనగర్ జిల్లా ఇంఛార్జి రామంచ భరత్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 22న ఉదయం 10:00 గంటలకు మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. లక్ష డప్పులతో నిర్వహించే సన్నాహక సమావేశానికి జిల్లాలోని ప్రతి గ్రామం నుండి డప్పులతో మాదిగలు, కవులు,కళాకారులు,ఉద్యోగులు,మాదిగ ప్రజాప్రతినిధులు,నాయకులు, మహిళలు,విద్యార్థులు,ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ రుద్రారం రాంచందర్, నాయకులు మంథని చందు,ఆంబాల రాజేందర్,మామిడిపల్లి బాపయ్య, పెద్దపల్లి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ అంబాల నరేష్,పులిపాక బానేశ్,కాదాసి చంద్రమౌళి,ఎర్రోళ్ల ఆదిత్య,శంకర్,తదితరులు పాల్గొన్నారు.




## 16 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు..

### - ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్..



గోదావరిఖని, జనవరి 21: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో మెడికల్ ఇన్వాలిడేషన్.. చనిపోయిన (ఎన్సీడబ్ల్యుఏ) ఉద్యోగుల డిపెండెంట్స్ 16 మందిలో 11 మంది పురుషులు, 6గురు మహిళలకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్జీ-1 జనరల్ మేనేజర్ జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ.. సింగరేణి సీ అండ్ ఏండీ ఎన్.బలరాం చొరవతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందించటం జరిగుతుందని అన్నారు. మెడికల్ బోర్డ్ కు దరఖాస్తు చేసున్నవారు వెంటనే ఆన్ఫిట్ అవటం.. ఆ వెంటనే వారి కుటుంబ సభ్యులలో డిపెండెంట్ కింద పోస్టింగ్ అందించటం త్వరితగతిన అవుతుందని అన్నారు. వీరికి ఆర్జీ-1 ఏరియాలో పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. అతి తక్కువ సమయంలో వీరికి పోస్టింగ్ ఇవ్వటం జరిగిందని అన్నారు. జాయిన్ కాబోవు ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. సింగరేణి భవిష్యత్ యువఉద్యోగుల చేతులలో ఉందని అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా పనియే ప్రత్యేక్ష దైవంగా భావించి తమ విధులకు హాజరు కావాలని, అదే విధంగా ఇట్టి ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లి, తండ్రులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్, డిజియం (పర్సనల్) మేనేజర్ కిరణ్ బాబు, సిఎంఒఏఐ ప్రతినిధి క్రాంతి, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను, ఏరియా ఇంజనీర్ డివి రావు, ఎజియం ఐఇడి అంజనేయులు, ఎన్విరాన్మెంట్ అధికారి అంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒలు శ్రావణ్ కుమార్, హనుమంతరావు, జీఎం ఆఫీస్, ప్రతినిధి రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జీడీకే 2ఏ గని ఆవరణలో గుండెపోటుపై అవగాహన..

గోదావరిఖని, జనవరి 21: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి. లలితకుమార్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ వారు అడిషనల్ సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజు గుండెపోటు-అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్జీ-1 ఏరియా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. పద్మ జీడీకే. 2ఏ గనిలో ఉద్యోగులందరికీ వివరిస్తూ, గుండెపోటు వచ్చే అవకాశాలు ఎవరికి ఎక్కువగా ఉంటాయి.. గుండెపోటు వచ్చేముందు లక్షణాలు గురించి వివరించారు. అలాగే గుండెపోటు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. గుండెపోటు అనుమానంగా అనిపిస్తే సకాలంలో గుర్తించి వైద్యులను సంప్రదించాలన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం ద్వారా గుండెపోటు బారినపడకుండా ఉండవచ్చన్నారు. నివారణ -నియంత్రణకు సంబంధించిన వివిధ మార్గాలను సూచించారు.



ఈ కార్యక్రమంలో ఎస్ఓఏం ఎస్.కె. అల్లావుద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు, జీడీకే. 2ఏ సెక్షన్ ఆఫీసర్ ఎండీ సల్మాన్ ఖాన్, ఈఈ ఎం. తిరుపతి, వెల్ఫేర్ ఆఫీసర్ (డబ్ల్యుఓ) గణేష్, వెంకన్న, పిట్ సెక్రటరీ, ఏఐటీయూసీ, ఎగ్జిక్యూటివ్స్, సూపర్వైజర్స్, అన్ని యూనియన్ల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### - నగర మేయర్ డాక్టర్ అనిల్ కుమార్

గోదావరిఖని, జనవరి 21: (ప్రజా కలం ప్రతినిధి)

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార భద్రత కార్డులు అందజేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 1, 2, 6,7, 11, 12, 16, 17, 21, 22, 26, 27, 31, 32, 36,37, 41, 42, 46, 47 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించగా 31 వ డివిజన్, 27వ డివిజన్ లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజాపాలన లో ఇందిరమ్మ ఇళ్ల కొరకు సుమారు 35,000 ధరఖాస్తులు రాగా క్షేత్ర -పరిశీలన చేసి 28, 539 మంది పక్కా ఇల్లు లేని వారీగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఇందులో 1790 మంది స్వంత స్థలం కలిగి ఉండగా 26, 749 మంది కి స్వంత స్థలం లేదని గుర్తించడం జరిగిందని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్, జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో అర్హులందరికీ ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు.

31వ డివిజన్ లో నిర్వహించిన వార్డు సభలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ఏసి) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ.. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 3179 ధరఖాస్తులు రాగా 2701 కుటుంబాలు కొత్త ఆహార భద్రతా కార్డుల జారీ కి అర్హులయ్యారని అన్నారు. మరో 9704 మంది రేషన్ కార్డుల్లో తమ కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం తదితర సవరణల కొరకు ధరఖాస్తు చేసుకోగా వాటిని కూడా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఈ జాబితాలో పేర్లు



లేని వారు తెల్ల కాగిత%శీ% పై తమ పేరు కుటుంబ సభ్యుల పేర్లు, ఆధార్ సంఖ్యలు, చిరునామా, ఫోన్ నెంబర్, కులం తదితర వివరాలు రాసి ధరఖాస్తు సమర్పిస్తే కూడా నమోదు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రాధాన్యతా ప్రకారం అర్హత పొందిన వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) దాసరి వేణు మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. జాబితాలో పేరు రాక వార్డు సభల్లో ధరఖాస్తు ఇవ్వలేకపోయిన వారు తరువాత ప్రజా పాలన కేంద్రాల్లో కూడా ఇవ్వవచ్చని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, కల్వల శిరీష సంజీవ్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా, రామగుండం మండల తహసిల్దార్ కుమార స్వామి, వన్ టౌన్ సి.ఐ. ఇంద్ర సేనా రెడ్డి, నగర పాలక సంస్థ ఇ ఇ రామన్, జమీల్ పాషా, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా బుధవారం 3, 4, 8. 9. 13, 14, 18, 19, 23, 24, 28, 29, 33, 34, 38,39, 43, 44, 48, 49 డివిజన్ లలో వార్డు సభలు జరగనున్నాయి అని తెలిపారు.

## ఈ.వి.ఎస్. ఎన్.జి.ఓ. ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు మాస్కుల పంపిణీ..

గోదావరిఖని, జనవరి 21: (ప్రజా కలం ప్రతినిధి)

హెచ్.ఎమ్.పి.వి. వైరస్ విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న సందర్భంగా 8 ఇంక్లైన్ కాలనీ, అల్లూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ.వి.ఎస్. ఎన్.జి.ఓ.ఎస్.ఇరికి మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వైరస్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇరికి మహేష్ మాట్లాడుతూ.. పిల్లలు 20 సెకన్ల పాటు చేతులు శుభ్రం గా సబ్బుతో కడుకోవాలని, ముఖ్యంగా 15 సంవత్సర లోపు



పిల్లలకు ఈ వైరస్ బారిన పడుతున్నారని "నమస్కారం ముద్దు, హాండ్ షేక్" వద్దు అని పేర్కొన్నారు. విద్యార్థులకు "మాస్క్ ల పంపిణీ" చేయడం ద్వారా ఈ వైరస్ వ్యాప్తి నిరోధిచవచ్చు అని పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు మాడిపెలిసాగర్, బాదె రాజలింగం, శేఖర్అన్న, ఆరేళి ప్రశాంత్, టీచర్లు వాణీ, రవీంద్ర, తదితరులు పాల్గొనారు.

## టిబి వ్యాధి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర కీలకం

### - జిల్లా సీనియర్ టిబి చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి



పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

టిబి వ్యాధి నిర్మూలణలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమైనదని,వారు తమ చిన్న వయస్సు నుండే టిబి గురించి అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో టిబి రహిత సమాజాన్ని నిర్మించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారని జిల్లా సీనియర్ టిబి చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి పేర్కొన్నారు.మండలంలోని రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తురకల మద్దికుంట గ్రామం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం విద్యార్థినీ విద్యార్థులకు టిబి వ్యాధిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా టిబి చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి విద్యార్థినీ విద్యార్థులకు వ్యాధి యొక్క లక్షణాలను వ్యాధి తీవ్రత ముందుగా వచ్చే లక్షణాలను వివరించారు.దగ్గు ఆకలి లేకపోవడం, రాత్రి సమయంలో వచ్చే జ్వరం, బరువు తగ్గడం,తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను సంప్రదించాలని తెలిపారు.ఇది అంటువ్యాధి కావడం వల్ల ఒకరి నుండి మరొకరికి సోకే ప్రమాదం ఉంటుందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ వ్యాదిపట్ల ఆందోళన చెందకుండా విద్యార్థులు బలమైన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు అనంతరం వ్యాధి ఉన్నట్లయితే అవసరమైన మందులను ఉచితంగా అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి.సుస్మిత జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, ఉపాధ్యాయబృందం,ఆశ అరుణ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐరేణి ఉదయ్ కుమార్ జన్మదిన వేడుకలు



8 ఇంక్లైన్ కాలనీ,జనవరి21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)కేంద్ర కార్మిక రత్న అవార్డు గ్రహీత ఐరేణి ఉదయ్ కుమార్ జన్మదిన వేడుకలు 8 ఇంక్లైన్ కాలని లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఘనంగా జరిగాయి.మిత్ర బృందం తో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయనకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు ఇవ్వాలని మిత్రబృందం ఉదయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ జన్మదిన వేడుకలలో ఉదయ్ కుమార్ మిత్రులు ఆకునూరి బాలంకూస్,బొచ్చు శంకర్,బైరం సదానందం,మోరే సారయ్య,శంకర్ దయాల్ శర్మ,లు పాల్గొన్నారు.

## ముస్లిం ఆడబిడ్డ వివాహానికి ఇంటి పెద్ద దిక్కు అయిన వ్యాల్ల హరీష్ రెడ్డి..

### - వివాహ ఖర్చులకు రూ.20 వేల ఆర్థిక సాయం

గోదావరిఖని, జనవరి 21: (ప్రజా కలం ప్రతినిధి) ముస్లిం ఆడబిడ్డ వివాహానికి వ్యాల్ల హరీష్ రెడ్డి ఇంటి పెద్ద దిక్కు అయి తన ఫౌండేషన్ ద్వారా రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. రామగుండం కార్పొరేషన్ 28వ డివిజన్ స్థానిక వినోబానగర్ కు చెందిన నిరుపేద ముస్లిం యువతి వివాహం సందర్భంగా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల అభ్యర్థన మేరకు వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా మంగళవారం యువతి వివాహానికి రూ.20 వేల ఆర్థికసాయం అందించారు. కార్పొరేషన్ కో అప్షన్ మెంబర్ తస్నిమ్ బాను జాహిద్ పాషా, ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు షేక్ హాజీ అలీ డివిజన్ అధ్యక్షుడు కొండ సురేష్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ మెంబర్ తస్నిమ్ బాను మాట్లాడుతూ యువతికి తండ్రీ చనిపోయారని, తల్లి పక్షవాతంతో బాధ పడుతున్నారని, ముగ్గురు ఆడపిల్లలలో ఒకరైన నస్రిన్ వివాహానికి సహాయం చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి నియోజకవర్గ ముస్లిం కుటుంబాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోయిల రవి, పొలాడి శ్రీనివాసరావు, హస్సన్, మునవర్, వంశీ క్రిష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ షఫీ ఖాన్, మొయిన్ ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్నల్ ప్రాక్టికల్ రాత పరీక్షలు..

గోదావరిఖని, జనవరి 21: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో అసిస్టెంట్ చైన్ మెన్, హెడ్ చైన్ మెన్, మున్షి, ఆఫీస్ అటెండెంట్ ప్రమోషన్స్ కు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ఈ పరీక్షలను కమిటీ మెంబర్స్ యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్ పర్సనల్ (డిజియం) కిరణ్ బాబు, ఏరియా సర్వే అధికారి లక్ష్మిరాజు సమక్షంలో చేపట్టారు. పరీక్షలను అసిస్టెంట్ చైర్మెన్ 2 పోస్టులు. హెడ్ చైన్మెన్-1 పోస్టు, మున్షి-1 పోస్టు, ఆఫీస్ అటెండెంట్-1 పోస్టులకు (పాక్టికల్, రాత పరీక్షలు నిర్వహించారు. ప్రమోషన్ కు సంబంధించిన (పాక్టికల్ పరీక్షలు అధికారుల సమక్షంలో పూర్తి పారదర్శంకంగా నిర్వహించామని అధికారులు తెలిపారు.



## ఎన్టీపీసీలో శీతాకాలపు జెమ్ వర్క్ షాప్ ప్రారంభం..



గోదావరిఖని, జనవరి 21: (ప్రజా కలం ప్రతినిధి)

బాలికా సాధికారత మిషన్-2025 శీతాకాలపు వర్క్ షాప్ ను మంగళవారం రామగుండం-ఎన్టీపీసీలో జీఎం (ఓఅండ్ఎం) అలోక్ కుమార్ త్రిపాఠి ప్రారంభించారు. ఎకె త్రిపాఠి ఈ రిఫ్రెషర్ కోర్సులో చురుకుగా పాల్గొనేలా బాలికలను ప్రేరేపించారు. ఫ్లాగ్ షిప్ ప్రోగ్రా%శీ% ఇది సమాజంపై గొప్ప ప్రభావాన్ని చూపుతుందని కూడా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోత్స్న త్రిపాఠి, బాల్ భవన్ ఇంచార్జ్ రూప సింఘారాయ్, డిఎంఎస్ సీనియర్ సభ్యురాలు మల్లిక, డిఎంఎస్ ఇతర సభ్యులు, జిఇఎమ్ బాలికల తల్లిదండ్రులు, హెచ్ఆర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులందరికీ తదుపరి స్టడీ కిట్లను పంపిణీ చేశారు. శీతాకాలపు వర్క్ షాప్ కోసం 50 మందికి పైగా అమ్మాయిలు పేరు నమోదు చేసుకున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



వికారాబాద్ జనవరి 21(ప్రజాకలం ప్రతినిధి ):

మండల పరిధిలోని పులుమామిడి, లింగంపల్లి, కేశవపల్లి గ్రామాల్లోరైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీ పథకాల పై నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలలో చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వం అందిస్తున్నారు.ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డు వంటి పథకాలు అందుతాయని అన్నారు. లిస్టులో ఉన్న పేర్లు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరిస్తారు. గ్రామాలలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల, ఆర్ ఐ, ఏ ఈ ఓ, ఏవోల, టీం అభ్యంతరాలను స్వీకరించడంతో పాటు ఆయా పథకాల కోసం ఇంకా ఎవరైనా అప్లికేషన్ ఇస్తే తీసుకుంటారని అన్నారు. అభ్యంతరాలను ఉన్నత సైహధికారులకు నివేదించి ఈనెల 26 లోగా లబ్ధిదారులకు ఫైనల్ లిస్టు తయారు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, ఎమ్మార్వో జయరాం,డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత,గ్రామాల ప్రత్యేక అధికారులు,ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చించల్ పేట్ గ్రామంలో ఘనంగా "ఊరడమ్మ" జాతర...!!

### - అమ్మవారికి ప్రత్యేక పూజల చేయించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య.



వికారాబాద్ జనవరి 21(ప్రజాకలం ప్రతినిధి )

డప్పు చప్పుళ్ళతో, పోతురాజుల విన్యాసాలతో చించల్ పేట్ గ్రామం మంగళవారం మారుమరోగింది.నవాబ్ పేట్ మండలం ఎమ్మెల్యే స్వగ్రామం చించల్ పేట్ గ్రామంలో సోమవారం, మంగళవారం జరిగిన ఊరడమ్మ జాతరలో ఎమ్మెల్లే కాలే యాదయ్య పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఊరడమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.ఈ జాతరలో పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పాడి పంటలు సంవృద్ధిగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సల్లంగా చూడాలంటూ గ్రామస్తులు అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,భక్తులు, గ్రామస్తులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డు కోసం కమిషనర్కు అప్లికేషన్ ఇస్తున్న అభ్యర్థి

మధిర జనవరి 21( ప్రజాకలం న్యూస్) మధిర మున్సిపాలిటీ పరిధిలో 10 వార్డు సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్కు కొత్త రేషన్ కార్డు కోసం అప్లికేషన్ ఇస్తున్న పదో వార్డు నివాసి వేముల నవీన్ కుమార్ అర్హులైన అందరికీ



ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ప్రభుత్వం అందించే అన్ని పథకాల వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ మల్లాది వాసు మరియు వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి మరియు మున్సిపాలిటీ సిబ్బంది,పదో వార్డు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ నెంబర్స్ దోర్నాల సునీల్, కోమాకుల రమ గూడెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలందరికీ ఇండ్లు రేషన్ కార్డులు

# ప్రజా పాలనలో సహకారం

### - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - సర్వే ద్వారా అర్హుల గుర్తింపు

### - ఈనెల 26న కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్న ప్రభుత్వం







(నందిగామ జనవరి 21 ప్రజాకలం ప్రతినిధి):

ప్రజా సంక్షేమం అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు 4 పథకాలు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన నందిగామ గ్రామ పంచాయతి ఆవరణలో ఎంపిడివో సుమతి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభ సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారన్నారు.. ప్రభుత్వ పథకాల మంజూరు నిరంతర ప్రక్రియ అని చెప్పారు. నాలుగు పథకాలు లబ్ధిదారులు జాబితా చదివి వినిపించారు. జాబితాలో కొందరి పేర్లు చేర్చలేదని ఆందోళన చెందావద్దని జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలక తీతంగా మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజేశ్వర్ ,అధికారులు ,అనాధికారులు ,ప్రజా ప్రతినిధులు ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక..

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - పథకాల అమలు నిరంతర ప్రక్రియ

### - నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి - సభల లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం జనవరి21( ప్రజా కలం న్యూస్)

ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్హౌఅన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు, న్యూస్, అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు. 4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని, ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు. ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు, జాబితా లో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం గ్రామ సభలలో పెట్టిన జాబితా, ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ పథకాలు అందుతాయని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ మండల ప్రత్యేక అధికారిణి/ జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఏపీఎం శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల

# మోసాల బారిన పడకండి

### - అప్రమత్తతే ఆయుధం.. సైబర్ నేరాల బారినపడి మోసపోకుండా జిల్లా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

ప్రజాకలం జిల్లా ప్రతినిధి జనవరి 21

మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై అలర్ట్ గా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు (ఐపిఎస్ ) జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు,హెర్బల్,హెల్త్ కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ మంగళవారం రోజున ఒక ప్రకటనను విడుదల చేశారు.తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని మళ్లీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు) మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు.గొలుసుకట్టుగా అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారని హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని,అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. విలాసవంతమైన వస్తువులిస్తామని,ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని,రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి,ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి,వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు.ఇలాంటి స్కీం లలో తొలుత చేరిన తక్కువ మందికి లాభాలు చూపించి, మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు.ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది.మనకు ఎటువంటి





సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు.మనల్ని నమ్మించి,మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి,మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే మోసగాళ్ల పని అని తెలిపారు. కాబట్టి ఇలాంటి నేరాల పట్ల మొబైల్ ఫోన్లను చూసే మనకు Facebook,వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈ-మెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఇటువంటి కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని తెలుప్పారు.తొందరపడి బాధలను,నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు.ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, www.cybercrime.gov.in ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు.సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేయగలిగితే అంత త్వరగా వారు కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు.

### మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మధిర జనవరి 21( ప్రజాకలం న్యూస్)

మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వివిధ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి



కోసం మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు చేసుకోగా. మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 21,500రు.ల చెక్కును ఈరోజు మాటూరు గ్రామానికి చెందిన రవితేజకు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మాటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎక్కిటల కృష్ణారావు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్, యన్నం కోటేశ్వరరావు మాటూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు కోలా శంకర్రావు, గోపినేని శివ మొదలగువారు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య అధ్యాపకుడికి నిట్ వరంగల్ నుంచి డాక్టరేట్ ప్రధానం

పాలేరు జనవరి 21( ప్రజా కలం న్యూస్)



ఖమ్మం రూరల్ మండల పరిధిలోని మంగళవారం స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ రెసర్చ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి గుమ్మడి చిరంజీవి నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ వరంగల్ సివిల్ విభాగం ప్రొఫెసర్ శంకర్ ఆధ్వర్యంలో ఇన్ఫ్లుయెన్స్ అఫ్ అగ్గరేగాటే గ్రాడేషన్ ఆన్ పెర్మబిలిటీ , క్లోగ్గింగ్ అండ్ పెర్ఫార్మన్స్ అఫ్ పోరస్ అస్ఫహల్ట్ మిక్సచర్స్ అనే అంశం పై పరిశోదనా తీసిస్ సమర్పించిగా ఐఐటీ బాంబే సివిల్ విభాగ అధిపతి ప్రొఫెసర్ ధర్మవీర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫైనల్ వైవ వాయిస్ నిర్వహించగా నిట్ వరంగల్ కంట్రోల్ అఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్ డాక్టరట్ ప్రధాన చేశారు. ఈ సందర్భంగా కళాశాల లో జరిగిన అభినందన సభలో కాళశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గితిక, ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి కృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి డీన్ అకాడమిక్స్ డాక్టర్ సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ హరిప్రసాద్, శ్రీకుమార్, అధ్యాపక మరియు అధ్యపాకె తార సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

### గురుకులాల్లో ప్రవేశాల కామన్

## ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం జనవరి21( ప్రజా కలం న్యూస్ )

గురుకులాల్లో ప్రవేశాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఫిబ్రవరి 1 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్ మీడియం



గురుకుల ప్రవేశాల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు, ఎస్సి, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతులలో ఖాళీల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాలు, టి.జి. టి.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్. ఖమ్మం, పరిగి ఎస్ఓఈ లలో 8వ తరగతి ప్రవేశాలు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానించినట్లు, ఆసక్తి గలవారు ఫిబ్రవరి 1 లోపు కుల, ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, వివరాలకు https://tgcet.cgg.gov.in నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీరక దృఢత్వానికి దోహతపడతాయి

## - ఎటపాక తహసీల్దార్... కారం. సుబ్బారావు

## - ప్రారంభమైన పాఠశాల మండల స్థాయి క్రీడా పోటీలు



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 21

ఎటపాక మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాల స్థాయి క్రీడా పోటీలు స్థానిక ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల నల్లకుంట క్రీడా మైదానంలో మంగళవారం నాడు క్రీడా పోటీలను మండల మేజిస్ట్రేట్ మరియు తాసిల్దార్ శ్రీ కారం సుబ్బారావు హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీరక దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని,విద్యార్థులందరూ విధిగా క్రీడల్లో పాల్గొనాలని కోరారు.వాలీబాల్ జూనియర్స్ సీనియర్స్, కబడ్డీ జూనియర్స్ సీనియర్స్ , ఖో ఖో జూనియర్స్ సీనియర్స్ బాల బాలికలకు వేరువేరుగా నిర్వహించడమైనది. రెండు రోజులపాటు జరుగు ఈ క్రీడా పోటీలను మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట ప్రధానోపాధ్యాయులు తాటి సీతారాములు,గుండాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, గౌరీ దేవి పేట ప్రధానోపాధ్యాయులు కనితి శేఖర్, నందిగామ ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, సీతాపురం ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు గొల్లగూడెం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విజయ్, క్రీడ నిర్వహణ కమిటీ బివి ప్రసాద్ పూసం శ్రీను, కాక రాజు, నెల్లిపాక ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మచ్చభీమయ్య పీఎంసి పేరెంట్స్ కమిటీ చైర్మన్ హాయ్ అప్పారావు , పిడి నాగిరెడ్డి మరియు పిఈటిలు ఉపాధ్యాయులు శ్రీశైలం లక్ష్మి మల్లం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన

జనవరి 21, ప్రజాకలం ప్రతినిధి. ( వరంగల్/ పర్వతగిరి)

జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో చదివే సమస్త విద్యార్థిని, విద్యార్థులకు నిత్యం ప్రతిరోజు రోడ్లపై జరిగే యాక్సిడెంట్స్ గల కారణాలను వివరించే కరపత్రికలను విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి జి. లింగారెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కరపత్రాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, సోదర సోదరీమణులు, బంధువులకు చదివి రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాలైన డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్ తో ప్రయాణించడం , అతివేగంగా వాహనాలు నడపడం, రాంగ్ రూట్లో ప్రయాణించడం, రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం వంటి విషయాలపై అవగాహన కలిగిస్తారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల్లో రోడ్డు భద్రతా విషయాలకు అవగాహన కలిగి రోడ్డు ప్రమాదాలను నివారించగలుగుతామని మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి ఉపదేశించారు. ఇదే అంశం మీద విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు బుధవారం రోజున జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి..

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




హనుమకొండ జనవరి 21 ప్రజా కలం ప్రతినిధి

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామపంచాయతీ కార్యాలయం లో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు, రైతు భరోసా పథకాలకు సంబంధించిన ముసాయిదాను కలెక్టర్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి చదివి వినిపించారు.ఆయా పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ముసాయిదా ను గ్రామ సభ ఆమోదం పొందిన తరువాత అర్హుల జాబితా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అందుతాయన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించిన తదుపరి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందుతుందన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రభుత్వం అందిస్తుందన్నారు.నాలుగు ప్రభుత్వ పథకాల కోసం ముసాయిదాలో పేర్లు లేనట్లయితే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డిస్క్ ల వద్ద దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరంకొనసాగుతుంద న్నారు. ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద ప్రజలు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు సిబ్బంది సహాయ పడాలన్నారు.దరఖాస్తు చేసుకున్న ప్రజల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి,జిల్లా హార్టికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు,డీఎల్పీవో గంగ భవాని, ఇంచార్జ్ ఎంపిడీవో కరుణాకర్ రెడ్డి, నాయబ్ తహసీల్దార్ రహీం పాషా,ఏపీవో విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల నిర్వాహణ నిరంతర ప్రక్రియ - కాంగ్రెస్ నేతలు

( వరంగల్/ పర్వతగిరి) జనవరి 21, ప్రజాకలం ప్రతినిధి.



పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో మంగళవారం ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ప్రత్యేక అధికారి పాక శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా పై గ్రామస్థులనుండి అభ్యంతరాలు దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ కార్యదర్శి సభలో లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు. సభలో కొంత మంది గ్రామస్థులు ఎదురు తిరగడం తో పాటు, అధికారులను నిలదీశారు. దీనితో సభలో కొంత అలజడి నెలకొంది.అనంతరం సభ సజావుగానే కొనసాగింది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు వస్తాయని ఎవరు అధైర్య పడద్దని స్థానిక కాంగ్రెస్ నేతలు భిక్షపతి, మహేందర్ ప్రజలకు తెలిపారు. ప్రభుత్వ పథకాల నిర్వాహణ నిరంతర ప్రక్రియ అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి మోహినొద్దీన్, టెక్నీకల్ అసిస్టెంట్ అన్వేష, జూనియర్ అసిస్టెంట్ కల్పన, తదితర గ్రామాల కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపాధ్యాయ దంపతుల పాలాభిషేకం

## - ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కందగట్ల సురేశ్

హనుమకొండ జనవరి 21 ప్రజా కలం ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపాధ్యాయ దంపతుల పాలాభిషేకం జీవో 317 ద్వారా 2021 డిసెంబర్ లో వేరువేరు జిల్లాలకు బదిలీ అయ్యారు. గడిచిన మూడు సంవత్సరాలుగా భర్త ఒక జిల్లాలో భార్య ఒక జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు.జీవో 243 ద్వారా విడిపోయిన కుటుంబాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కలిపిందని ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు సోమవారం వెలువడ్డాయి.విడిపోయిన కుటుంబాలను కలిపినందుకు కృతజ్ఞతగా బదిలీలు పొందిన ఉపాధ్యాయ దంపతుల కుటుంబాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కందగట్ల సురేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విడిపోయిన దంపతులను ఒకే జిల్లాకు బదిలీ చేస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉపాధ్యాయ దంపతులను కలిపారని 843 మంది ఈ బదిలీల ద్వారా లబ్ధి పొందారు.బదిలీ పొందిన ఉపాధ్యాయ కుటుంబాలలో మూడు సంవత్సరాలుగా కరువైన ఆనందం ఒక్కసారిగా వెల్లు విరిసిందని మేమందరం జీవితాంతం రుణపడి ఉంటామని గడిచిన మూడు సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసినప్పటికీ ఉపాధ్యాయ దంపతులు బదిలీలకు నోచుకోలేదని వేరువేరు జిల్లాల్లో భర్త భార్యలు విడివిడిగా జీవనం కొనసాగించారు.అసాధ్యం అనుకున్న ఉపాధ్యాయ దంపతుల బదిలీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుసాధ్యం చేసి చూపించిందని తమ కుటుంబాలను ఒకటి చేసినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటామని బదిలీ పొందిన ఉపాధ్యాయ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో యాంసాని వేణుగోపాల్, శ్రీహరి, శ్రీపాల్,రాసుధా రెడ్డి, వేణు, రాజు,రాధిక,గౌసియా, కల్పనా,మంజుల, శశికళ,ఇంద్రాణి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# బొంపెల్లి దేవేందర్రావుకు ఎర్రబెల్లి స్వర్ణ, వరదరాజేశ్వరరావు ల పరామర్శ

జనవరి 21, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి) పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు గారి అత్త గారైన గుండారపు



అమృతమ్మ సోమవారం రోజున మరణించగా వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ - వరద రాజేశ్వర్ రావు. ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకులు తౌర్రి పద్మ , మహిళా మండల అధ్యక్షులు సువర్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి మధుకర్ రావు, మాజీ సర్పంచ్ ఈర్య నాయక్, మసాని భాస్కర్, మహంకాల శ్రీను, కనగంటి మల్లికార్జున్, గడ్డం శేఖరయ్య, భూక్య శ్రీను, బుక్క ప్రభాకర్, బానోత్ కిషన్, గంధం బాలరాజ్, మంద రాజు, గుండం రవి, అన్నం మహేష్, హేమ రాజు, మసాని పూరషోతం,మసాని సుధాకర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి




వరంగల్ జనవరి 21 ప్రజా కలం ప్రతినిధి

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్ తో కలసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక,సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు.జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు.ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు.అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి,జెడ్పి సీఈఓ రాం రెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి,ఆర్డిఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వాలీబాల్ కప్ పోస్టర్ ఆవిష్కరణ

కూకట్ పల్లి, జనవరి 21, ప్రజా కలం ప్రతినిధి:

కె పి హెచ్ బి కల్చరల్ వెల్ఫేర్ మరియు స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ను మంగళవారం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా క్రీడల పట్ల యువకులు, యువతులను ప్రోత్సహిస్తున్న శేరి సతీష్ రెడ్డిని సింగిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఆప్‌కు కాంగ్రెస్ టెన్షన్



న్యూఢిల్లీ: ఢిల్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ వ్యూహం అంతా ఆప్ బలమైన ఫ్రంట్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఢిల్లీలో బలమైన అభ్యర్థులను నిలబెట్టడంతో పాటు, కాంగ్రెస్ దళిత, ముస్లిం ఫార్ములాపై ముందుకు సాగుతోంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను త్రిముఖ పోటీగా మార్చడానికి కాంగ్రెస్ అన్ని ప్రయత్నాలను చేసింది. ఒక వైపు పార్టీ ఎన్నికల యుద్ధంలో అన్ని పెద్ద లీడర్లను నిలబెట్టింది. పార్టీ పెద్దలు కూడా ప్రచారంలో జోరుగా పాల్గొంటున్నారు. గత కొన్నాళ్లుగా కోల్పోయిన ఓటు బ్యాంకును తిరిగి పొందడానికి కాంగ్రెస్ శతవిధాలా ప్రయత్నిస్తోంది. 2013 కి ముందు కాంగ్రెస్ కు ఉన్న ఓటు బ్యాంకును ఆమ్ ఆద్మీ పార్టీ కైవసం చేసుకుంది కాంగ్రెస్ ఇప్పుడు స్ట్రాంగ్ గా రీఎంట్రీ ఇస్తే.. అది అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీకి హాని కలిగించవచ్చు. ఈ వాదనలతో పాటు రాజకీయ వర్గాల్లో రెండు ప్రశ్నలు ఉన్నాయి. మొదటిది, కాంగ్రెస్ తన కోల్పోయిన మద్దతును తిరిగి పొందగలదా.. రెండవది, ఆప్(ను ఇబ్బందుల్లో పడేయాలంటే కాంగ్రెస్ ఎన్ని ఓట్లను దక్కించుకోవాల్సి ఉంటుందిఢిల్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ వ్యూహం అంతా ఆప్ బలమైన ఫ్రంట్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఢిల్లీలో బలమైన అభ్యర్థులను నిలబెట్టడంతో పాటు, కాంగ్రెస్ దళిత, ముస్లిం ఫార్ములాపై ముందుకు సాగుతోంది. ఆప్‌లోని ముగ్గురు అగ్ర నాయకులను ఎదుర్కొనేం దుకు కాంగ్రెస్ కూడా ఒక వ్యూహాన్ని రూపొందించింది. ఇది కాకుండా, పార్టీకి చెందిన ముగ్గురు పెద్ద నాయకులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలోకి దూకనున్నారు. న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ స్వయంగా ప్రచారం చేస్తారు. రాహుల్ గాంధీ కూడా 3 రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. దీని ద్వారా కాంగ్రెస్ దాదాపు 20 సీట్లను గెలుచుకోవాలని చూస్తోంది.ఢిల్లీలో కాంగ్రెస్ కు ఎన్ని ఓట్లు వస్తాయి. అది ఆప్ పనితీరుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందా అనేది పెద్ద ప్రశ్న. దీన్ని 3 పాయింట్లలో అర్థం చేసుకుందాం?

1. ఢిల్లీలో బిజెపికి వచ్చిన ఓట్లు

ఈ డీలిమిటేషన్‌తోనే 2008 ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 57 లక్షల ఓట్లు పోలయ్యాయి. అందులో భారతీయ జనతా పార్టీకి 22.4 లక్షల ఓట్లు వచ్చాయి. శాతం పరంగా చూస్తే, ఈ ఎన్నికల్లో బిజెపికి 36.34 శాతం ఓట్లు వచ్చాయి. 2013లో ఢిల్లీలో దాదాపు 78 లక్షల ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో బిజెపికి 33.3 శాతం ఓట్లు వచ్చాయి. సంఖ్యాపరంగా చూస్తే, బిజెపికి దాదాపు 26 లక్షల ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ 31 స్థానాలు గెలుచుకుంది. ఇది 2008లో 23 కంటే 8 ఎక్కువ. 2015లో బిజెపి(ఃఏఖ) సీట్లు 31 నుండి 3కి తగ్గాయి.. కానీ బిజెపి ఓట్లలో పెద్దగా తగ్గుదల లేదు. 2015లో దాదాపు 85 లక్షల ఓట్లు పోలయ్యాయి. అందులో బిజెపికి 32 శాతం అంటే 29 లక్షల ఓట్లు వచ్చాయి. 2020లో బిజెపి సీట్లు 3 నుండి 8కి పెరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 90 లక్షల ఓట్లు పోలయ్యాయి. బిజెపి కూటమికి 37 వేల ఓట్లు వచ్చాయి. గత 4 ఎన్నికల ట్రాక్ రికార్డ్‌ను పరిశీలిస్తే, బిజెపి ఓట్ల సంఖ్యలో పెద్దగా మార్పు రాలేదు. పైగా బీజేపీ ఓట్ల సంఖ్య పెరిగింది.

2. ఆప్, కాంగ్రెస్ పొందిన ఓట్లు

2013లో ఆమ్ ఆద్మీ పార్టీ 28 సీట్లు గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో ఆప్ దాదాపు 23 లక్షల ఓట్లను సాధించింది. 8 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ కు 19 లక్షల ఓట్లు వచ్చాయి. 2008లో కాంగ్రెస్ కు 24 లక్షల ఓట్లు వచ్చాయి. 2015 ఎన్నికల్లో ఆప్ సీట్లు 28 నుంచి 67కి పెరిగాయి. కాంగ్రెస్ సీట్లు 8 నుండి సున్నాకి తగ్గాయి. ఈ ఎన్నికల్లో ఆప్ కు 48.7 లక్షల ఓట్లు రాగా, కాంగ్రెస్ కు 8.5 లక్షల ఓట్లు వచ్చాయి. 2020లో ఆప్ సీట్లు 67 నుండి 62కి తగ్గాయి. అయితే, కాంగ్రెస్ సున్నా సీట్లు వచ్చినా ఎటువంటి తేడా రాలేదు. 2020లో కాంగ్రెస్‌కు 2 లక్షల ఓట్లు రాగా, ఆప్‌కు 49 లక్షల ఓట్లు వచ్చాయి. గత 3 ఎన్నికల డేటాను మనం పరిశీలిస్తే, కాంగ్రెస్ ఓట్లు సులభంగా ఆప్ వైపు మళ్లాయి.

3. అందరి దృష్టి ఈసారి ఎన్నికల మీదే

ఎన్నికల సంఘం ప్రకారం.. ఈసారి ఢిల్లీలో మొత్తం 1.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారు ఫిబ్రవరి 5న ఎమ్మెల్యేలను, ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి ఓటు వేస్తారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీలో దాదాపు కోటి ఓట్లు పోలవుతాయని నిపుణులు భావిస్తున్నారు. ఓట్ల శాతం దాదాపు 70 ఉండవచ్చు. కాంగ్రెస్ 10 లక్షలకు పైగా ఓట్లను పొందడంలో విజయవంతమైతే, ఎన్నికల్లో ఆప్ కష్టాలు పెరుగుతాయి. 2020లో ఆప్, బిజెపి ఓట్ల మధ్య అంతరం 12 లక్షలు. 2025 ఎన్నికల యుద్ధంలో ఈ అంతరాన్ని తగ్గించడానికి బిజెపి కూడా బలమైన ఫ్రంట్‌ను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ 2013లో లాగా 19 లక్షల ఓట్లు పొందగలిగితేనే, అది ఆప్ రాజకీయ ఆరోగ్యంపై ఏదైనా ప్రభావం చూపుతుంది, లేకుంటే కాంగ్రెస్ ఢిల్లీలో ఓటు కొట్టే పార్టీగా మిగిలిపోతుంది. శాతం పరంగా చూస్తే, ఇది దాదాపు 10-12 శాతం ఉంటుంది. ప్రస్తుతం ఢిల్లీలో కాంగ్రెస్ కు 4 శాతం ఓట్లు ఉన్నాయి.

# ఆర్థికంగా ఆర్టీసీ నిలదొక్కే యత్నం



హైదరాబాద్ : తెలంగాణలో బస్సుల్లో ప్రయాణించేవారి సంఖ్య బాగా పెరిగింది. దీంతో బస్టాండ్లు రద్దీగా మారుతున్నాయి. అటు మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. బస్టాండ్లు, బస్ డిపోలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. అందుకోసం భారీగా నిధులు కేటాయించింది. రాష్ట్రంలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి ఇచ్చింది. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు, బస్ స్టేషన్‌లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. రద్దీకి అనుగుణంగా బస్టాండ్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

1. పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లిలోకొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ. 11.70 కోట్లు కేటాయిస్తూ బోర్డు అనుమతులు ఇచ్చింది.
2. ములుగుజిల్లా ఏటూరునాగారంలో కొత్తబస్ డిపో నిర్మాణం కోసం రూ. 6.28 కోట్లు కేటాయిస్తూ అనుమతులు వచ్చాయి.
3. ములుగుజిల్లా ములుగులో కొత్తబస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 5.11 కోట్లు కేటాయిస్తూ బోర్డు అనుమతులు ఇచ్చింది.
4. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ. 3.75కోట్లుకేటాయిస్తూ..ఆర్టీసీబోర్డునిర్ణయం తీసుకుంది.
5. ఖమ్మం జిల్లా మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం.. రూ. 10.00 కోట్లు కేటాయించారు.
6. ములుగు జిల్లా మంగపేటలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 51.00 లక్షలు కేటాయిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది.
7. పెద్దపల్లి జిల్లా మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం రూ. 95.00 లక్షలు కేటాయిస్తూ.. అనుమతులు వచ్చాయి.
8. సూర్యాపేట జిల్లా కోదాడ వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం.. రూ. 17.95 కోట్లు కేటాయిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది.
9. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం, రాబోయే సరస్వతి పుష్కరాల దృష్ట్యా.. ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది.

. రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు.. ప్రస్తుతమున్న 97 డిపోలు, బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని.. అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు.. ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు.'రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నాం. అదే సమయంలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాం. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్ల పనులు త్వరతిగతిన పూర్తి చేయాలి. దీనికి సంబంధించి ఇప్పటికే ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇచ్చాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

# 10 నెలల నుంచి తెరుచుకోని కే హబ్ తాళాలు

వరంగల్ : కాకతీయ యూనివర్సిటీలో పరిశోధనలను ప్రోత్సహించాలని సంకల్పించారు. వివిధ ఆవిష్కరణలకు ఉపయోగపడేందుకు 'కె హబ్'ను ఏర్పాటు చేశారు. కానీ.. అది ఇంతవరకు తెరచుకోవడం లేదు. ఫలితంగా కోట్లాది రూపాయలు వృథా అవుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్(రూసా) ఫండ్స్ రూ. 50 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో కాకతీయ యూనివర్సిటీలో కె-హబ్‌ను నిర్మించారు. దాదాపు ఏడాదిన్నర కిందటే పనులన్నీ పూర్తయ్యాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దీనిని ప్రారంభించడంలో నిర్లక్ష్యం చూపింది. గవర్నమెంట్ మారిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, స్థానిక నేతలంతా కలిసి ఆర్భాటంగా 'కె-హబ్'ను ప్రారంభించారు.దానిని ప్రారంభించి పది నెలలవుతున్నా కాకతీయ యూనివర్సిటీ అధికారులు ఇంతవరకు దాని తాళాలు తీసిన పాపాన పోలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి 'కె?హబ్' నిర్మాణం, అందులో పరికరాల కోసం రూసా ఫండ్స్ రూ. 50 కోట్లు రిలీజ్ అయ్యాయి. కానీ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి యూనివర్సిటీ అధికారులు చొరవ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నెలలు గడుస్తున్నా ఆవిష్కరణల వైపు అడుగులు వేయడం లేదు. తాళాలతోనే దర్శనమిస్తోందిరూసా ఫండ్స్‌తో 'కె-హబ్' నిర్వహణకు సొంత భవనం, ప్రాజెక్టులకు సంబంధించిన పరిశోధన కేంద్రాలు, మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. ఇందుకు మొదట విడతగా 2020లోనే రూసా రూ. 15 కోట్లు విడుదల చేసింది. దీంతో తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ. 6 కోట్లతో 'కె హబ్' బిల్డింగ్ పనులు చేపట్టారు. 2022లోనే పనులు పూర్తయ్యాయి. కానీ అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్దగా పట్టించుకోక కె-హబ్ ఓపెనింగ్‌కు నోచుకోలేదు.గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం, విద్యార్థులు పరిశోధనలకు దూరమవుతుండటంతో.. సమస్యను ఇక్కడి విద్యార్థి సంఘాల నేతలు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కె హబ్ లో ఇంటర్నల్ వర్క్స్ అన్నీ పూర్తి చేశారు. ఆ తరువాత 2024 మార్చి 10వ తేదీన వరంగల్ నగర పర్యటనకు వచ్చిన పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇతర నేతలంతా కలిసి 'కె?హబ్'ను ప్రాంభించారు. అనంతరం వర్సిటీ అధికారులు కె?హబ్‌కు తాళాలు వేసి పెట్టారు.కె?హబ్ ఏర్పాటు కోసం రూసా ఫండ్స్ రూ. 50 కోట్లు రిలీజ్ చేయగా.. అందులో రూ. 6 కోట్లతో బిల్డింగ్, రూ. 9 కోట్లను మౌలిక వసతుల కల్పనకు కేటాయించారు. రూ. 23 కోట్లతో సెంటర్ ఫర్ డ్రగ్ రీసెర్చ్, సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్, సెంటర్ ఫర్ నానో డ్రగ్ డెలివరీ సిస్టమ్స్, సెంటర్ ఫర్ మాలిక్యూల్స్ అండ్ మెటీరియల్ ఫిజిక్స్, తదితర పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది.మిగతా రూ. 12 కోట్లను యూనివర్సిటీ టీచర్ల వ్యక్తిగత పరిశోధనకు కోసం ఖర్చు చేయాలి. కె హబ్ వినియోగంలోకి వస్తే అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), సైబర్ సెక్యూరిటీ, ఫార్మా స్యూటికల్ సైన్స్, రోబోటిక్స్, జియోలాజికల్ సైన్స్, తదితర రంగాల్లో పరిశోధనలు జరిగే అవకాశం ఉంది. యూనివర్సిటీతో పాటు ఇతరుల పరిశోధనలకు కూడా ఇదే ఇంక్యుబేషన్ సెంటర్ కూడా ఉపయోగపడుతుంది.కెహబ్, పరిశోధనల కోసం ఫండ్స్ రిలీజ్ అయినా.. యూనివర్సిటీ అధికారులు మాత్రం దానిని పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. యూజీసీ ఆఫీసర్లు, కేయూ అధికారుల సమన్వయంతో కంబైన్డ్ మీటింగ్ నిర్వహించి, కె-హబ్ ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ఇక్కడి అధికారులు చొరవ తీసుకోవాల్సి ఉంది. కాకతీయ యూనివర్సిటీ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే కె-హబ్ తెరచుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, యూనివర్సిటీ అధికారులు తగిన చర్యలు చేపట్టి.. కాకతీయ యూనివర్సిటీలో పరిశోధనల కోసం ఏర్పాటు చేసిన కె-హబ్ ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చొరవ చూపాలని.. విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# "శివ శివ" ఏమిటి పరధ్యానం..!?

## తనిఖీలు సరే చర్యలేవి..!.
## సమయపాలన పాటించని వైద్యులు...
## నాణ్యమైన వైద్యం ఎండమావేనా..?




వరంగల్ : శివుడి ఆజ్ఞ లేనిది చీమైనా కుట్టదు అన్న సామెత నిజమో అబద్ధమో తెలియదు గాని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో వరంగల్ జిల్లాలో నకిలీ వైద్యుల బాగోతాలు మూడు పువ్వులు ఆరు కాయలు వలె నడుస్తుంది అన్న విమర్శలు జిల్లాలో జోరుగా వినిపిస్తున్నాయి తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాలలోని మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో చేస్తున్న ప్రణాళికలు క్షేత్రస్థాయిలో ఫలించటం లేదన్న అపోహ ప్రజల్లో నెలకొంది దానికి ప్రధానంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేస్తున్న అధికారి అండదండలతో ఈ తంతు సాగుతుందన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి వరంగల్ జిల్లాలో 14 మండలాలు ఉండగా ఆయా మండలాలలో నెలకొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు సమయపాలన పాటించకపోవడంపై గ్రామాలలో మండలాలలో ప్రజలు పెదవిరుస్తున్నారు ఇటీవల జిల్లా ఆరోగ్యశాఖ అధికారి జిల్లాలోని కొన్ని మండలాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి సమయపాలన పాటించాలని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని చేసిన సూచనలు ఎక్కడ అమలు కావటం లేదన్న అపవాదు ప్రజల్లో వినిపిస్తోంది కఠినమైన రీతిలో చర్యలు లేకపోవడంతో వైద్యాధికారి సూచనలను అధికారులతో పాటు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది నిబంధనలను పాటించకపోవడంపై మండలాలలో తీవ్రమైన నిరసన వ్యక్తం అవుతుంది గతంతో పోలిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తెలంగాణ ప్రభుత్వం ఎంతో పటిష్టవంతంగా బలవపేతం చేస్తున్న వైద్య సేవలు మాత్రం మునుపటి కంటే మెరుగన్న రీతిలో ఉండటం లేదన్న విమర్శలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి తనిఖీలు సర్వసాధారణంగా జరుగుతుంటాయి అన్న అభిప్రాయం కిందిస్థాయి సిబ్బందిలో ఉండటంతో వాటిని పాటించేవారు ఎక్కడా కనిపించడం లేదన్న అభిప్రాయం ప్రజల వ్యక్తం అవుతుంది వీటికి తోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉండే ఆరోగ్య ఉప కేంద్రాల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డ సందంగా తయారైందని ఆయా గ్రామాల ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు యధా రాజా తథా ప్రజా అన్న రీతిలో వరంగల్ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు

**తనిఖీలు సరే చర్యలేవి ?...** వరంగల్ జిల్లాలో నకిలీ వైద్యులు విచ్చలవిడిగా ఆస్పత్రులను నిర్వహిస్తుండడంతో ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు వైద్యం నారాయను హరి అన్నారు పెద్దలు కానీ వైద్యులు ఆసుపత్రికి వచ్చిన ప్రజలను ముక్కు పిండి వివిధ పరీక్షల పేరుతో జేబులు ఖాళీ చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి జిల్లాలో ఎవరు నిజమైన వైద్యులు కాదో తెలవక మోసపోయే పరిస్థితి జిల్లాలో నెలకొందని ప్రజలు అనుకుంటున్నారు వరంగల్ జిల్లాలో నకిలీ ఎంబిబిఎస్ లా జోరు కొనసాగుడుతుండడంతో నాణ్యమైన వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్న చర్చ కొనసాగుతోంది ఈ క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ను తనిఖీ చేసి వస్తున్నారే కానీ నాణ్యమైన వైద్య సేవలో నిర్వాహలలో జరుగుతున్న లోపాలపై దృష్టి సారించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు అదేవిధంగా జిల్లాలో నకిలీ ఎంబిబిఎస్ లో జోరుకు నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలకు వైద్యాధికారి ముందుకు రాకపోవడంతో వారు తీరుపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. అలాంటప్పుడు వరంగల్ జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఎక్కడ అందుతాయని ప్రజలు నిలదీస్తున్నారు వరంగల్ జిల్లాలోని నర్సంపేట నల్లబెల్లి జిల్లాలోని ఇతర మండలాలలో నకిలీ వైద్యాధికారుల జోరు కొనసాగుతుండడంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సరిగా స్పందించకపోవడం అధికారుల తీరు పట్ల ప్రజలు మండిపడుతున్నారు.

# పవన్ ఇంటిపై ఎగిరిన డ్రోన్ ప్రభుత్వానిదే..



విజయవాడ : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయం జనసేన పార్టీ ఆఫీసుపై డ్రోన్ చక్కర్లు కొట్టిన వ్యవహారం కలకలం రేపుతోంది. ఈ డ్రోన్ ను పోలీసులు గుర్తించారు. అది ఏపీ ఫైబర్ నెట్ సంస్థకు చెందిన డ్రోన్ గా తేల్చారు. ట్రాఫిక్, పారిశుద్ధ్య కాల్వల నిర్వహణ, రహదారుల స్థితిగతులపై ప్రభుత్వం అధ్యయనం చేస్తుంది. ఈ పైలట్ ప్రాజెక్టులో భాగంగా మంగళగిరిలో ఏపీ ఫైబర్ నెట్ అధ్యయనం చేపట్టింది. ఇందులో భాగంగానే మంగళగిరిలో టీడీపీ, జనసేన కార్యాలయాలపై డ్రోన్ ఎగిరినట్లు పోలీసులు గుర్తించారు.మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంపై ఎగిరిన డ్రోన్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ డ్రోన్ ఏపీ ఫైబర్ నెట్ సంస్థదిగా పోలీసులు తేల్చారు. రెండ్రోజులుగా ఈ కేసుపై విచారణ చేపట్టిన పోలీసులు....పైలట్ ప్రాజెక్టులో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో డ్రోన్ సర్వే చేపట్టినట్లు గుర్తించారు.

**డ్రోన్ వ్యవహారంపై డీజీపీ ఏమన్నారంటే..**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రతపై డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. పవన్ కల్యాణ్ భద్రతపై ప్రతీ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నామన్నారు. పవన్ కల్యాణ్ ఇంటపై డ్రోన్ ఎగురవేయడంపై విచారణ చేస్తామన్నారు. పవన్ ఇంటిపై డ్రోన్ ఎగిరిందా? లేదా? అనేది నిర్ధారిస్తామని చెప్పారు. పవన్ కల్యాణ్ ఉత్తరాంధ్ర పర్యటనలో భద్రతాపరంగా ఎలాంటి లోపం లేదన్నారు. పవన్ పర్యటన అనంతరం పోలీస్ దుస్తుల్లో వచ్చిన వ్యక్తి ఎవరనే విషయంపైనా విచారణ జరుగుతుందని డీజీపీ వెల్లడించారు.రాజమండ్రిలో పర్యటించిన డీజీపీ ద్వారకా తిరుమలరావు...పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్‌బంక్‌ను ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ...పవన్ భద్రతపై ప్రతి అంశాన్ని సీరియస్‌గా విచారణ చేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. నిన్న సాయంత్రానికి విచారణ పూర్తి కావాల్సి ఉందన్నారు. కానీ ఇంకాస్త సమయం కావాలని కోరడంతో ఇవాళ్టి వరకు దర్యాప్తునకు అవకాశం కల్పించామన్నారు. డ్రోన్ ఎగరడంపై పోలీసులు కీలక సమాచారాన్ని సేకరించారన్నారు. నేటి సాయంత్రానికి డ్రోన్ ఎగిరిన అంశానికి సంబంధించి మొత్తం విచారణ పూర్తి అవుతుందన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన సందర్భంగా నకిలీ పోలీసు ప్రత్యక్షం, విజయవాడ బుక్ ఫెయిర్ ప్రారంభోత్సవం సమయంలో విద్యుత్ అంతరాయం, తాజాగా పవన్ క్యాంపు కార్యాలయంపై డ్రోన్ కలకలం రేగింది. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ భద్రతపై జనసేన నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ అంశాలను వేరువేరుగా చూస్తున్నామని డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. మన్యం జిల్లాలో పవన్ పర్యటనలో ఎలాంటి భద్రతా లోపం జరగలేదని, కేవలం పర్యటన పూర్తి అయిన తర్వాతే నకిలీ పోలీసు వచ్చినట్లు డీజీపీ పేర్కొన్నారు. విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. పవన్ ఇంటిపై డ్రోన్ కెమెరాను ఎవరు ఎగురవేశారు? అది డ్రోన్ కెమెరానా? అనేది ప్రాథమికంగా నిర్ధారణకు వస్తామని తెలిపారు. అయితే డ్రోన్ ప్రభుత్వానిదేనని పోలీసులు తేల్చారు.

# జన సంద్రంగా నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం

**- నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం పర్యావరణ సమతుల్యాన్ని కాపడదాం...**

**- ప్రతి ఒక్కరూ నేలపట్టు సందర్శించి ప్రకృతిని ఆస్వాదించాలని కోరిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

తడ సూళ్లూరుపేట,:- ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 సందర్భంగా మూడవ రోజు సోమవారం కూడా నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం జనసంద్రంగా మారింది, నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం పర్యావరణ సమతుల్యాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడదామని, నేలపట్టు పక్షులు అభయారన్యాన్ని అందరూ సందర్శించి ప్రకృతిని ఆస్వాదించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తడ మండలం పరిధిలోని నేలపట్టు పక్షుల అభయారణ్యంను కలెక్టర్ సందర్శించి పలువురు విద్యార్థినీ విద్యార్థులు, పర్యాటకులతో మాట్లాడి ఏర్పాట్ల వివరాలు వారి అనుభూతి అడిగి తెలుసుకున్నారు. పలువురు ఏర్పాట్లపై వారి ఆనందాన్ని వ్యక్త పరిచారు. కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పులికాట్ సరస్సు నందు పెలికాన్ పక్షులు చేపలను ఆహారంగా తీసుకొని వాటి సంతతిని పెంపొందించుకొని తిరిగి వాటి సొంత ప్రాంతానికి వెళ్తాయని తెలిపారు. ఈ పులికాట్ పర్యావరణం ఒక విలక్షణమైనటువంటి ఎకలాజికల్ సిస్టమ్ కలిగి ఉంటుందని తెలిపారు. ఈ సరస్సు పర్యావరణం సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ప్లాస్టిక్ వాడకాన్ని ఈ పరిసర ప్రాంతాల్లో వినియోగించరాదని కోరారు పర్యాటకుల సందర్శనార్థం వారికి గైడ్లను ఏర్పాటు చేయడంతో పాటు తగినంత భద్రతా ఏర్పాటు మౌలిక వసతులు ఏర్పాట్లు కల్పించడం జరిగింది అని తెలుపుతూ ఈ పక్షుల పండుగ మూడవ రోజున కూడా ఇంత అశేష జనసందోహం వచ్చి ప్రకృతిని ఆస్వాదించడం ఎంతో మంచి అనుభూతిని వారికి కల్పిస్తుందని తెలిపారు.



ఈ సందర్భంగా కలెక్టర్ బైనాక్యులర్ తో పక్షులని వీక్షించారు. అంతకుమునుపు సూళ్ళూరుపేట ఎంఎల్ఏ నెలవల విజయశ్రీ నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రాన్ని సందర్శించి పర్యాటకులతో మాట్లాడారు. నేలపట్టు పక్షుల పండుగకు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పర్యావరణ విజ్ఞాన కేంద్రం నందు పాల్గొని అక్కడకు వచ్చినటువంటి సందర్శకులతో మాట్లాడుతూ ఇలాంటి ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాటు చేయడం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమం గత నాలుగు సంవత్సరాలుగా చేయలేకపోయారని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ రాష్ట్ర పండగల ఘనంగా నిర్వహించాలని సూచించారని తెలిపారు అందుకే ఈ సంవత్సరం ఈ పక్షుల పండుగ నిర్వహిస్తున్నామని తెలిపారు ఇంక మీదట ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కి జిల్లా కలెక్టర్ కి అందరికీ ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు

# కట్టుబడి ఉంటాం

## -టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



**గజ్వేల్ నియోజకవర్గం:21 జనవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం మరియు భూమిలేని నిరుపదలకు ఇందిరా ఆత్మీయ భరోసా అలాగే రేషన్ కార్డు నమోదు ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా నేరుగా లబ్ధిదారులను గ్రామ సభ నిర్వహించి గ్రామ ప్రజల సమక్షంలోనే ఎంపిక చేయాలని నిర్ణయించింది. మంగళవారం గజ్వేల్ మండలంలోని జాలిగామ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి బండారి శ్రీకాంత్ రావు, హాజరయ్యారు వారి వెంట గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకం శ్రీనివాస్, కుమ్మరి ఆనంద్ పాల్గొని ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఏదైతే హామీలు ఇచ్చిందో హామీలకు కట్టుబడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చేస్తుందన్నారు గత ప్రభుత్వంలో పది సంవత్సరాలు గడిచిన ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్కొక్కటి నెరవేర్చుతున్నామన్నారు రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన ఉంటుందన్నారు.

# రెండో వార్డు లో దరఖాస్తుల స్వీకరణ

గజ్వేల్:21 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డులో క్యాసారం గ్రామంలో ప్రజా పాలన వార్డు సభలో భాగంగా రేషన్ కార్డులు ఇందిర ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై గల దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. ఈ ప్రజా పాలన వార్డు సభకి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మునగారి రాజు, వార్డు కౌన్సిలర్ బాలమణి, మండల్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, సేవాలాల్ అధ్యక్షుడు సయ్యద్ బాబా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కప్పు భాస్కర్, మహమ్మద్ అస్గర్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయన్నారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో వంటేరు కొండల్ రెడ్డి, మల్లారెడ్డి కుమ్మరి శ్రీను వడ్డెరం లక్ష్మి, మున్సిపల్ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది




# ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

## - కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య

## -ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి




**గజ్వేల్:21 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి)**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు పూర్తిగా విఫలం అయింది అని మూడవ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ లోని మూడో వార్డులో ఏర్పాటుచేసిన గ్రామసభలో పాల్గొన్న కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ విచ్చలవిడిగా హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పటూ చేసుకొని ఇప్పుడు 13నెలలు అయినా ఏ ఒక్క హామీలు పూర్తిగా అమలు చేయడం లేదు.

అదే కెసిఆర్ ప్రభుత్వం ప్రజల ప్రక్షానా ఉండి ప్రజలకు ఎంతో ఉపయోగపడే పనులను చేసారు

రైతులకు రైతు బంధు,రైతు బీమా, నిరంతర విద్యుత్, రైతులకు ఉచిత కరెంట్, సాగు నీరు, తాగు నీరు, ప్రాజెక్టులు, రోడ్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, న్యూట్రిషియాన్ కిట్లు, బతుకమ్మ చీరలు, మైనారిటీ వాళ్లకు బట్టలు, వృద్దులకు పింఛన్లు, వితంతు పింఛలు, వికలాంగుల పింఛన్లు, బీడీ పింఛన్లు, ఒంటరి మహిళాకు పింఛన్లు, డబుల్ బెడ్రూంలు, చెరువుల అభివృద్ధి, కెసిఆర్ కిట్లు, అలాగే 33 జిల్లాలను ఏర్పటూ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, జిల్లా పోలీస్ ఆఫీసులు, అర్ డి ఓ కార్యాలయంలు కొత్తగా నిర్మాణం చేపట్టారు, ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో అభివృద్ధి పనులను కెసిఆర్ చేపట్టారు.

దేశంలోనే తెలంగాణాను అభివృద్ధి పాతంలో నడిపించారు. తెలంగాణా ను నంబర్ వన్ స్థానంలో నిలపారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటాల కోసం గ్రామసభలు చేయడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు

# రాజ్యాంగ పిఠిక,అంబేడ్కర్ చిత్రపటంతో గణతంత్ర దినోత్సవం జరపాలి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 21:

భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర అత్యున్నత దేశంగా ప్రపంచం ముందు అవతరించడానికి భారత రాజ్యాంగమే కారణం. అలాంటి రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 నుంచి అమలు చేసుకుని నేటికీ 75ఏండ్లు పూర్తవుతున్న శుభ సందర్భంగా జనవరి 26న వేడుకలు జరగనున్నాయి. ఐతే ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జెండా వందనం వద్ద రాజ్యాంగ గ్రంథాన్ని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటాన్ని గౌరవార్థంగా ఏర్పాటు చేయలని డిమాండ్ చేశారు. ఇంతేగాకుండా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలన్నింటిలో రాజ్యాంగ పీఠికను పఠనం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నుంచి అధికారిక ప్రభుత్వ ఉత్తర్వు (జీ.ఆర్)ని ప్రకటించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. దీనిని ప్రజాస్వామ్య డిమాండ్ గా రాష్ట్ర వ్యాప్తంగా తమ ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్పి) చేపట్టిన లక్ష పోస్ట్ కార్డుల బట్వాడా ఉద్యమంలో భాగంగా డిఎస్పి మోర్తాడ్ మండల శాఖ తరపున 300పోస్ట్ కార్డులను సిఎం కార్యాలయానికి బట్వాడ చేయడం జరిగిందన్నారు. దేశప్రజల జీవితాల్లో విప్లవాత్మకమైన సమూల మార్పులకు రాజ్యాంగ బద్ధంగా జరుగుతున్న శాసనయుక్త పరిపాలననే మూల కారణమని మండల అధ్యక్షుడు ఉమేష్ మహారాజ్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు స్వాభిమానులు పాల్గొన్నారు.


గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,
'ధర్మ సమాజ్ పార్టీ' మరియు 'తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీ రాజ్యాధికార సాధన-JAC' ల ఉమ్మడిగా నమస్కరించి వ్రాయు విజ్ఞప్తి.
ఆ అద్భుత దృశ్యాన్ని మీ ద్వారా తెలంగాణ ప్రజలందరికి చూపిస్తారని ఆశిస్తున్నాం.
పై 3 డిమాండ్ల కోసం...
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "ముఖ్యమంత్రి కి లక్ష ఉత్తరాల పోస్ట్ కార్డు ఉద్యమం" లో భాగంగా మా ప్రాంతం నుండి కూడా మీకు ఈ ఉత్తరాన్ని పంపిస్తున్నాము.
పేరు:
గ్రామం:
మండలం:
జిల్లా:
POST CARD
రేవంత్ రెడ్డి గారికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి
ముఖ్యమంత్రి కార్యాలయం, 6th ఫ్లోర్,
Dr.BR. అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం,
సెక్రటేరియట్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
పిన PIN 500022

# ప్రాథమిక పాఠశాలకు ఆండ్రాయిడ్ టెలివిజన్ సెట్ వితరణ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 21

కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన కమ్మర్ పల్లి సింగిల్ విండో చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆండ్రాయిడ్ టెలివిజన్ సెట్ ను



వితరణ చేశారు. ఈ మేరకు దేవేందర్ తన తండ్రి స్వర్గీయ రేగుంట రాజన్న జ్ఞాపకార్థం ఈ ఆండ్రాయిడ్ టెలివిజన్ సెట్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అందజేశారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం డిజిటల్ తరగతుల బోధన కొరకు ఆండ్రాయిడ్ టెలివిజన్ సెట్ ను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గిరిధర్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు సహకారం అందించడం అభినందనీయమన్నారు. పాఠశాల విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పాఠశాలకు చేయూతను అందించిన దేవేందర్ ను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సోమ దశరథ్, సభ్యులు అశోక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఉపాధ్యాయులు సల్లూరి కిషన్ గౌడ్, సిరిమల్ల దేవన్న, రంగాచారి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, సుమలత ,శిరీష, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**నం. NW/148/WIII/టెండరు ప్రకటన/ 2024-25 తేది: 16-01-2025** PUB/0057

టెండరు వివరాలు **www.ireps.gov.in** వద్ద అప్‌లోడ్ చేయబడినవి

**క్ర.సం.1, టెండరు నం.** T-202425-3-074, **అథారిటీ:** Co-ord, **టెండరు విలువ (రూ):** 7,88,52,085.18, **బయానా(రూ):** 54,43,000.00, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **పని వివరణ:**SW-I-మన్మాడ్-ముద్ఖేడ్ (అప్/డౌన్)-సెస్ మరమ్మతు-86700 cum & అకోలా-పూర్ణా-సెస్ మరమ్మతు-40000cum (IRPSM ID-11.0.31.24.3.53.010 PB నం.157 of FY 2024-25)SW-II-నాందేడ్ డివిజన్-మన్మాడ్-ముద్ఖేడ్ (అప్ & SL) సెక్షన్: కొత్త విస్తృత PSC స్లీపర్స్‌పై 1660 నం.లు/కి.మీ. రీకప్‌మెంట్‌తో సహా కొత్త 60 కిలోల R 260 గ్రేడ్ రైల్స్ (LWR) తో PSC 6 స్లీపర్స్ 1660 నం.లు/కి.మీ. సాంద్రతపై Exg.60Kg/90 UTS రైల్స్ యొక్క CTR (P) మరియు 35 సెం.మీ.కి బల్లాస్ట్ కుషన్‌ను పెంచడం మరియు 15.317 కి.మీ. మొత్తం పొడవు కొరకు బల్లాస్ట్ యొక్క డీప్ స్క్రీనింగ్ (మంజూరైన స్థానాలు అనుబంధంగా చేర్చబడ్డాయి) (ప్రాజెక్ట్ ఐడి: 11.04.31.24.3.53.002 & PB ఐటం నం. 155 of 2024-25) (బ్యాలెన్స్ పని సెస్ పని) SW-III: నాందేడ్ డివిజన్-మన్మాడ్-ముద్ఖేడ్ (UP/DN/SL) సెక్షన్: కొత్త విస్తృత PSC స్లీపర్లపై 1660 నం.లు/కి.మీ. రీకప్‌మెంట్ తో సహా కొత్త 60 కిలోల R 260 గ్రేడ్ రైల్స్ (LWR) తో PSC 5 స్లీపర్స్ 1540 నం.లు/కి.మీ. సాంద్రతపై Exg.52 Kg/90 UTS రైల్స్ యొక్క CTR(P) మరియు 35 సెం.మీ.కి బల్లాస్ట్ కుషన్‌ను పెంచడం మరియు 7.270 కి.మీ. మొత్తం పొడవు కొరకు బల్లాస్ట్ యొక్క డీప్ స్క్రీనింగ్ (మంజూరైన స్థానాలు అనుబంధంగా చేర్చబడ్డాయి) (IRPSM ప్రాజెక్ట్ ఐడి: 77.04.31.23.1.53.001 & PB నం. 514 of 2023-24 (ADEN జాల్నా క్రింద కొత్తగా సెటప్ చేయబడిన సాటునా (SCO) బల్లాస్ట్ డిపో కోసం బ్యాలెన్స్ సెస్ పని) **టెండరు ఫారం ధర (రూ):** 0.00

**క్ర.సం.1, టెండరు నం.** T-202425-3-074, **అదేతరహా పని (50 లక్షలకు పైగా వ్యయం కొరకు):** జోనల్ పనులు మినహాయించి ఏదైనా సివిల్ ఇంజినీరింగ్ పని.

పై టెండరు ముగింపు తేది 07-02-2025న 15.00 గంటలకు

Sr.DEN/Co.Ord/నాందేడ్
A0074

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

# అర్హులను బట్టి ప్రభుత్వ పథకాల ఎంపిక చేయాలి

## ప్రజా పాలనకు విస్తృతంగా దరఖాస్తులు

సిద్ధిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 21.

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అర్హుల కోసం ప్రజా పాలన సభలకు మండల వ్యాప్తంగా విస్తృతంగా దరఖాస్తులు




వస్తున్నాయి. మంగళవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో తాసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ, మొదలైన అధికారుల పర్యవేక్షణలో ఆయా గ్రామాలలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో అధికారులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని , సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ప్రజలు ఎవరి మాటలు నమ్మి పైరవీకారులకు డబ్బులు ఇవ్వవద్దని కోరారు. అర్హతను బట్టి ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజా ప్రతినిధు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 71 సెల్ ఫోన్ రికవరి చేసి ఇచ్చిన అదనపు పోలీస్ కమీషనర్(అడ్మిన్)




**నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)జనవరి 21:**

ఈ మధ్య కాలంలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో సెల్ ఫోన్ లు పోయినవారివి దాదాపు 71 రికవరి చేయడం జరిగింది అని నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ అడ్మిన్ బస్వ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఈ మొత్తం 71 సెల్ ఫోన్లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరి చేసిన మొబైల్ ఫోన్లను బాధిత యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. ప్రతీఒక్కరు వారి సెల్ ఫోన్లను వాడడంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎవ్వరైనా వారి సెల్ ఫోన్ పోయినట్లయితే వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అట్టి నంబర్ ను www.ceir.gov.in వెబ్ సైటు లో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందవర్చాలి అని, అలా చేసినట్లయితే త్వరగా వారి సెల్ ఫోన్ ను పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు ఈ పద్ధతిని సద్వినియోగపర్చుకోవాలని తెలియజేశారు. ఈ విధంగా రికవరి చేసిన సెల్ ఫోన్ లను నేడు పోలీస్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) జి. బస్వారెడ్డి ఆధ్వర్యంలో 71 మందికి అందజేశారు. ఇందులో కృషిచేసిన బి. మాన్ సింగ్,పి.సి 663 బోధన్ టౌన్ పి.యస్., డి. అనుషా మహిళా పి.సి 2704, టౌన్ 1 పి.యస్. ఆర్. సుష్మ, మహిళా పి.సి :2312 ఐ.టి సెల్, లను ప్రశంసా పత్రములు ఇచ్చి అభినందించారు.



# కామారెడ్డిలో విద్యుత్ సబ్ స్టేషన్ దగ్ధం

## కోటి రూపాయల ప్రభుత్వ ఆస్తి నష్టం...

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డులోని రాజీవ్ పార్క్ పక్కన గల 32/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్వాహకుల నిర్లక్ష్యము వల్ల ప్రమాదవశాత్తు మంటలు ఏర్పడి విద్యుత్ సబ్ స్టేషన్ మంగళవారం మధ్యాహ్నం దగ్ధమైంది. సబ్ స్టేషన్ నిర్వాహకులు పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు భావిస్తున్నారు. సబ్ స్టేషన్ నిర్వాహకులు ప్రతిరోజు సబ్ స్టేషన్ ను పర్యవేక్షించి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని, జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లైన్ ట్రిప్ కాలేదని విద్యుత్ తీగలు తెగి పడలేదని అయినప్పటికీ సబ్ స్టేషన్ కాలిపోవడం విద్యుత్తు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే జరిగి ఉంటుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ ఎస్సీ శ్రావణ్ కుమార్ వివరణ సబ్ స్టేషన్ లో ఆయిల్ ఎక్కువ ఉండటం వల్ల పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని పిటిఆర్ వైండింగ్ కాలిపోయి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయని అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సాంకేతిక కారణాల వలన ఈ సంఘటన జరిగిందని భావిస్తున్నామన్నారు. ఈ ఘటన వల్ల ప్రాణ నష్టం జరగలేదని సకాలంలో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేయడం జరిగిందన్నారు. సబ్ స్టేషన్ దగ్ధం వల్ల కోటి రూపాయల వరకు ప్రభుత్వ ఆస్తి నష్టం జరిగినట్లు భావిస్తున్నామన్నారు.

## వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష సమావేశం

కూకట్ పల్లి, జనవరి 21, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం తన క్యాంపు



కార్యాలయంలో వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా గతంలో ప్రారంభించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే నూతన పనులకు సంబంధించి ఇటీవలే వాటర్ వర్క్స్ ఎండి ని కలిసి తెలపడం జరిగిందని, దీనికి సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ పైప్ లైన్లకు సంబంధించి జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయ పరుచుకుంటూ పనులు పూర్తి చేయాలని ఎక్కడా కూడా ప్రజలకి ఇబ్బందులు కలగకుండా వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం ప్రభాకర్, మెగా ఇంజనీరింగ్ నుంచి అజయ్ అధికారులు పాల్గొన్నారు.

## కేశవరం గ్రామంలో కన్నుల పండుగా మల్లన్న జాతర

### -స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్ పేట / జనవరి 21 ( ప్రజా కలం ప్రతినిధి ) :

అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర నిర్వహించారు. మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న జాతర జరిపారు. ఉదయం స్వామి వారి కళ్యాణం, అనంతరం అగ్నిగుండాలు తొక్కుట, సాయంత్రం స్వామివారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కళ్యాణోత్సవంలో భాగంగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.





## అక్షరాలు దిద్దిన బడిలో మరోసారి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న విద్యార్థులు

## చదువుల కోవెల.. మూడు తరాల కలయిక!

**నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 21:**

ఇక్కడ చదువుకున్న వారు తమ పిల్లలతో పాటు మనుమాండ్లను అదే చోట చదివిస్తున్నారు. ఇలా మూడు తరల వారు ఒకే వేదికను పంచుకోవడం మహాఘట్టనికి పాఠశాల వేదిక అయింది. మధుర స్మృతులను గుర్తు చేసుకునెల నందిపేట్ నిండుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పాఠశాలకు రంగులద్ది, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. చదువు చెప్పిన



గురువులకు కబురు పంపారు. చదివిన బడి పరిసరాలు చూసి బావోద్వగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.

బావితరాలకురోల్ మోడల్ గా నిలిచిన విద్యార్థులు

దాదాపు 50 సంవత్సరాల కలసిన ఈ ఆత్మీయ వేడుకలో బావోద్వేగా సన్నివేశాలు కనిపించాయి. సంస్కారం, చదువు ఇచ్చిన ఈ స్కూల్ ను ఎన్నటికీ మరువం అన్నారు. ఎన్నో ఏళ్ల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అందరు చక్కటి సాయంత్రాన్ని గడిపారు. భావితరాలకు పాఠశాల పూర్వ విద్యార్థులను ఆదర్శంగా నిలిపి పాఠశాల 65 ఏళ్ల విజయప్రస్థానం నందిపేట్ మండలానికి గర్వకారణం అని అన్నారు. స్వర్ణోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్క విద్యార్థి తమ వంతు సహకారాన్ని అందించి, గురువులను విద్యార్థి, విద్యార్థులను ఒక చోటికి తెచ్చి, చిన్ననాటి స్నేహితులను కలిపిన కమిటీ సభ్యులను మరియు పూర్వ విద్యార్థులకు ఈ వేడుకల విజయానికి ప్రత్యేకంగా శ్రమించిన నిర్వాహక కమిటీకి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 50 ఏళ్లు పూర్తి కావడంతో గోల్డెన్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువు లతో కలిసి వైభవంగా నిర్వహించారు.

## నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదు

### -మంకిడి స్వామి రాయపోల్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 21.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలలో పేదోళ్లకు ఇవ్వకుండా ఊరికి సంబంధంలేని పేర్లను గ్రామాలలో గ్రామసభలో వారి పేర్లు రావడం, గ్రామాలలో ఉన్న అసలైన పేదవారికి ప్రభుత్వ సహాయం అందకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు ఎక్కడ పోయినాయి కుల గణన సర్వే ఎటుపాయే ఇప్పుడు ప్రజాపాలన గ్రామసభల డ్రామాలు దేనికోసం. 5గా ప్రజలను గోల్మాల్ చేయడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు పథకాలు అందించడం ఉత్తమాటేనా... అని అన్నారు. గ్రామ సభలో చదివిన జాబితాలోని ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా రైతు కూలీలకు ఇచ్చే భరోసా కొత్త రేషన్ కార్డులు అందరికి వస్తాయా? లేక గ్రామసభ వరకే సంతోషం పరిమితం అవుతుందా? రానివారికి తీసుకొనే దరఖాస్తులు చెత్తబుట్టలోకేనా వారికి ఇచ్చేది ఉందా తేటతెల్లం చేయాలని స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి మాట్లాడుతూ రాయపోల్



మండలంలోని గ్రామాలలో జరుగుతున్న గ్రామ సభలో హాజరైన ప్రజలను చూస్తే బాదేశిందని అన్నారు. ఎన్నో రోజులుగా కొత్త రేషన్ కార్డుకు, ఇండ్లకు, కొత్త పింఛన్ కు, రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు ఇస్తానని చెప్పిన 12.వేల భృతికోసం, దరఖాస్తులు చేసుకొని ఎదురుచూపులు చూస్తున్న ప్రజలకు నిరాశే మిగిలింది మళ్ళీ దరఖాస్తులు పెట్టుకోవడానికే పరిమితం కావడం ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

భూమిలేని నిరుపేదలకు ఇస్తానని చెప్పి కేవలం ఈజిఎస్ లేబర్ కార్డు ఉన్నవారికే పరిమితం చేయడంతో భూమిలేని జాబ్ కార్డు లేని చాలామంది నిరుపేదలు ప్రభుత్వ భరోసాను అందుకోలేక మిగిలిపోతు ఆవేదన చెందుతున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదాకా ఒకమాట ప్రభుత్వం వచ్చాక మరొమాట అన్నట్టుగా గత ప్రభుత్వానికి తీసిపోనివిధంగా తయారైందని అన్నారు. ఏం మారింది ఏం మారింది అంటే గులాబీ కండువా పోయి మూడు రంగుల కండవా వచ్చింది తప్ప మరి ఏమి మారలేదు.

పేదోళ్లకు న్యాయం చేద్దామన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని, ఇంటింటికి ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని ఫొటోలు తీసి నేడు గ్రామసభలో చదివిన జాబితాలో వారి పెరులేనివారే ఎక్కువ సంఖ్యలో ఉండడం చాలామంది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ ద్వందనీతిని ఎండగడుతూ అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారని ఇప్పటికైనా అర్హులైన ప్రతిఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు కొత్త పింఛన్లు భూమిలేని నిరుపేదలకు అందరికి ప్రభుత్వ ఆసరా అందించాలని కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు




నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి) జనవరి 21 :

ప్రజా పాలనలో పేదలకు అర్హులకు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని మోర్తాడ్ ఎమ్మార్వో సత్యనారాయణ అన్నారు. మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో జరిగిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అర్హులైన వారు లిస్టులో పేరు లేనివారు దరఖాస్తు చేసుకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పలాలు అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాలెం కార్యదర్శి సంతోష్ ఫీల్డ్ అసిస్టెంట్ పలిగిరి శంకర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఇదుగాని శివులు



**గజ్వేల్:21 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాల్గవ వార్డు లో వార్డు సభల ద్వారా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక అర్హుల జాబితా గుర్తింపు కార్యక్రమంలో భాగంగా గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ ఆఫీసర్స్, వార్డు ప్రజలు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఇదుగాని శివులు మాట్లాడుతూ లిస్టులో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళనల చెందాల్సిన అవసరం లేదు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు విడతల వారీగా వస్తాయని నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయి అని అన్నారు. ప్రతిపక్షాలు చెబుతున్నటువంటి పుకార్లను ప్రజలు నమ్మొద్దని ఆయన పేర్కొన్నారు. పది సంవత్సరాలలో ఏ ఒక్కరి కూడా రేషన్ కార్డు ఇవ్వని వాళ్లు ఖాళీ స్థలం ఉన్నవారికి ఏ ఒక్కరికి కూడా రూపాయి సహాయం చేయని వారు ఈరోజు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ మహోత్సమైన కార్యక్రమానికి చేపట్టడంతో జీర్ణించుకోలేని ప్రత్యక్ష పార్టీలు నాయకులు వార్డులలో అల్లరి చేయడానికి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు కానీ 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక ఎంతో ఇబ్బంది పడ్డా ప్రజలు ఎంతో ఆసక్తిగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. నాయకుల మాటలు విని వార్డులలో లొల్లి చేసే టీఆర్ఎస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. నాయకుల మాటలు విని నాయకుల మెప్పుకోసం ప్రజలలో చులకన కావద్దు అని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొల్లూరు సత్యనారాయణ, శీల, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# డి.జె.ఎఫ్ రాష్ట్ర మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరణ చేసిన ఎస్ఐ నాగరాజు

అడ్డగూడూరు/జనవరి 21(ప్రజాకలం ప్రతినిధి)

ఈ నెల 24 వ తేదీన జరిగే డి.జె.ఎఫ్ రాష్ట్ర మహాసభ జాతీయ అధ్యక్షుడు మాసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డి,జె,ఎఫ్)అడ్డగూడూరు మండల అధ్యక్షులు కడియం.రవివర్మ ఆధ్వర్యంలో జనవరి 24న ఓరుగల్లులో జరిగే డీ.జే.ఎఫ్ రాష్ట్ర మహాసభ కరపత్రంను ఎస్సై నాగరాజు ట్రైనింగ్ ఎస్.ఐ.రవి,చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ..ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే వాళ్లే జర్నలిస్టులు అని అన్నారు.ప్రభుత్వంచే ఎలాంటి జీతభత్యాలు ఆశించకుండా పని చేసేది జర్నలిస్టులు మాత్రమే అని అన్నారు.ప్రజాహితమే లక్ష్యంగా పనిచేసేవారంతా జర్నలిస్ట్ లేనని.అక్షర యోధులకు చిన్న పెద్ద తారతమ్యం లేదని చాటి చెప్పుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన ప్రగతిశీల పాత్రికేయ ఐక్య కూటమే డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డి,జె,ఎఫ్)అని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ పనిచేసే చిన్న,పెద్ద పత్రికలతో పాటు యూట్యూబ్ న్యూస్ ఛానల్ డిజిటల్ వెబ్ మీడియాతో పాటు అన్ని రకాల మీడియాలో పనిచేసే అక్షర సైనికులు అందరికీ అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ఆశయంతో డీ జే ఎఫ్ జాతీయ స్థాయిలో పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల (డి.జే.ఎఫ్)కమిటీ సభ్యులు పనుమటి సైదులు(న్యూస్ ఇండియా)బాలెంల కళ్యాణి దుర్గయ్య(ప్రజా సాక్షి)చింత సుధాకర్(ప్రజా జ్యోతి)బాలెల పరశురాములు(సత్యనిష్ట) నీర్మాల సందీప్(ప్రజా కలం)నీర్మాల వెంకటేశ్వర్లు(ప్రజా వాయిస్)మందుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అక్షిత అక్షరం... ప్రజాదర్పణం

## : మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి





హైదరాబాద్, జనవరి 21 (ప్రజాకలం ప్రతినిధి):

ఉన్నది ఉన్నట్లు...ఉండదు కనికట్టు తరహా ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రంగా ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళ వారం బిఆర్ కే భవన్ అక్షిత తెలుగు జాతీయ దిన పత్రిక 2025 క్యాలెండర్ ను అక్షిత చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగితో కలిసి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు... ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాయుధంగా అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు. నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. మూడు దశాబ్దాల తన జర్నలిజం పయనంలో ముక్కుసూటిగా, ఉన్నది ఉన్నట్లుగా వార్తలు రాస్తూ ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. అక్షిత తెలుగు జాతీయ దినపత్రికను గత పదిహేనేళ్లుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధికై అక్షిత అక్షర శంఖారావం సాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చిన్న మధ్యతరహా దిన మాస పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్, బొమ్మపాల వెంకటయ్య, సీహెచ్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్షిత అక్షరం.. ప్రజాహితం

టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాహితంగా అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక పరిడవిల్లుతుందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ఆకాంక్షించారు. మంగళవారం అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ మాట్లాడుతూ ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రంగా..ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షరయజ్ఞం సాగిస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పని చేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. వాస్తవాలకు దర్పణం పట్టేలా అక్షిత అక్షర సమరం సాగిస్తుందన్నారు. అనతి కాలంలోనే పాఠకుల ఆదరణను చురగొని ప్రధాన స్రవంతి కల్గిన పత్రికలకు ధీటుగా అక్షిత వెలుగొందు తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చిన్న మధ్యతరహా దిన మాస పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్, బొమ్మపాల వెంకటయ్య, సీహెచ్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

## -గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మందుల సామేలు

అడ్డగూడూర్ జనవరి 21 (ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూర్ మండల పరిధిలో చిన్నపడిశాల, బొడ్డుగూడెం, చిర్రగూడూర్, మానాయికుంట, గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా మరియు ఇందిరమ్మ ఇల్లు పథకాల అమలు కొరకు గ్రామ సభలు నిర్వహించారు. మానాయి కుంట గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ముఖ్య అతిధిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామ సభలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడం కోసమేనని అన్ని పథకాలు ప్రతి ఒక్క నిరుపేద అర్హత కలిగిన అందరికీ




అందుతాయని,పేర్కొన్నారు. లిస్టులో పేరు రాలేదని చింతించకుండా మిగతా వారందరు మరల దరఖాస్తులు చేసుకోవచ్చు అని తెలియజేశారు.ప్రత్యేక గ్రామసభల ద్వారా అర్హులందరూ కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ప్రతి ఒక్క పేద బిడ్డకి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 పథకాల గ్యారెంటీ తప్పకుండా అమలు చేసి తీరుతామని అని అన్నారు, ప్రతి రైతుకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు మానాయికుంట అంటేనే మహనీయుల కుంట అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ స్పెషల్ ఆఫీసర్ కృష్ణ,ఎంపీడీవో శంకరయ్య, ఎమ్మార్వో శేషగిరిరావు ప్రభుత్వ అధికారులు మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సిరెడ్డి, డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సభల్లో పాల్గొన్న.. మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండల్ ప్రజా కలం ప్రతినిధి

జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని పలు డివిజన్లలో జరుగుతున్న ప్రజాపాలన సభల్లో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు పరిచే దిశగా నిర్వహిస్తున్న ప్రజా పాలన సభల్లో సంక్షేమ






పథకాలను నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందించడం కొరకై నిర్వహించిన సభలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనకు ప్రాధాన్యత ఇస్తూ దరఖాస్తుల ఆధారంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సభల్లో భాగస్వాములు కావాలని ప్రజలందరూ అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు, రాజ్ కుమార్, బల్లి రోజా శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, డివిజన్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం

తుర్కపల్లి, జనవరి 21(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో సోమవారం స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై తక్యుద్దీన్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప లు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు శారీరక దృఢత్వం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. చదువులతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు అవసరమని అన్నారు. క్రీడలు నిర్వహించడం పట్ల యజమాన్యాన్ని అభినందించారు. ఐదు పాఠశాలల విద్యార్థులు కోకో, కబడ్డీ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరుంధతి విద్యాలయాల అధినేత దశరథ గౌడ్ ,డైరెక్టర్ ప్రతిమ, అరుంధతి స్కూల్ కీసర ప్రిన్సిపల్ ప్రసన్న, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, మాంటిసోరి స్కూల్ రాజపేట ప్రిన్సిపల్ లలితాదేవి ,ఉపాధ్యాయ బృందం, పిఈటిల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు




# గ్రామసభలను పారదర్శకంగా నిర్వహించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భూదాన్ పోచంపల్లి :జనవరి 20,( ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను అర్హులైన వారికి ప్రతి ఒక్క లబ్ధిదారు లకు అందుతాయని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం రోజున కాప్రాయ్ పల్లి గ్రామంలో తనిఖీ చేశారు సర్వే చేసిన అధికారులను అడిగి తెలుసుకున్నారు . ప్రభుత్వం అందించనున్న నాలుగు సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అర్హులు చేసే విధంగా గ్రామసభలను పారిదర్శికంగా నిర్వహించాలని ఆయన కోరారు. గ్రామాలలో రేషన్ కార్డు లో పేరు రాని వారిని తిరిగి అప్లికేషన్ చేసుకునే విధంగా తగిన సూచనలను అందించాలని అన్నారు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా గ్రామ సభలను నిర్వహించాలని వారికి అనుగుణంగా వివరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునంద, ఇన్చార్జి తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో రాపర్తి భాస్కర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు.



# ఘనంగా డీసీసీ ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ జన్మదిన వేడుకలు

తుర్కపల్లి, జనవరి 21(ప్రజా కలం ప్రతినిధి)

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు,మాజీ సర్పంచ్ బాబు నాయక్,బిచ్చు నాయక్,రామోజీ నాయక్ మండల ఉపాధ్యక్షుడు రాజారామ్ నాయక్ ఆలేరు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్,మాజీ యూత్ అధ్యక్షులు బాలు యాదవ్,నాయకులు సుగ్రీవ చారి,మంగు నాయక్,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు....



# అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

తుర్కపల్లి, జనవరి 21(ప్రజా కలం ప్రతినిధి)

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల తహసిల్దార్ దేశ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. వెంకటాపూర్ గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి లు గ్రామ సభలో పాల్గొన్నారు. మండలంలోని వేల్పుపల్లి, కోనాపూర్, పెద్దతండ, బద్దూ తండా, గొల్లగూడెం, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన ప్రతి లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, అధికారులు పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందటమే ప్రభుత్వ లక్ష్యం

### : ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి : జనవరి 21,(ప్రజా కలం ప్రతినిధి:)**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జలాల్ పు, మెహర్ నగర్ గ్రామాల్లో, పట్టణ కేంద్రంలో పలు వార్డుల్లో ప్రభుత్వ పథకాలపై నిర్వహించిన



గ్రామ సభలకు ఆయన హాజరై ప్రసంగించారు. పలుచోట్ల అర్హత జాబితాలో పేర్లు రాలేదని లబ్ధిదారులు సభ దృష్టికి తీసుకువచ్చారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. అర్హుల జాబితాలో పేర్లు రాకపోతే ఆందోళన చెందవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులందరికీ పథకాలు అందుతాయని భరోసా కల్పించారు. గత ప్రభుత్వం చేయని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సునంద, పురపాలిక కమిషనర్ వెంకటేశ్వర నాయక్, ఇన్చార్జి తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో భాస్కర్, పురపాలిక చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# ఏలాంటి అపోహాలు వద్దు..



నిజామాబాద్, జనవరి 21: (ప్రజాకలం ప్రతినిధి)

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ.. లోలం గ్రామసభలో కలెక్టర్ స్పష్టీకరణ..

సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, రాని వారు ఏలాంటి అపోహలు పడవద్దని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. మంగళవారం ఇందల్ వాయి మండలంలోని లోలం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా రూ.12 వేల అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు.

ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు.ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామ సభ వీటికి ఆమోదం తెలిపింది. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు.రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహాలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలు ,ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు భరోసా కల్పించారు. గ్రామ సభలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మండల ప్రత్యేక అధికారి వీరాస్వామి, ఎంపిఓ రాజ్ కాంత్ రావు, డిప్యూటీ తహసిల్దార్ శైలజా,మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు మేకల సూవర్త, మాజీ సర్పంచ్ గుట్ట గంగాధర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కే మల్లేష్,ఎస్ హెచ్ ఓ మనోజ్ కుమార్, విస్తరణ అధికారి, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేపద్మారావు కు తీవ్ర అస్వస్థత

## స్టంట్ వేసిన ప్రాణాలు పోసిన వైద్యులు



సికింద్రాబాద్: జనవరి21:ప్రజాకలం ప్రతినిధి

సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గుండెపోటుకు గురైయ్యారు. కుటుంబ సభ్యులతో కలిసి డేహ్రా డూన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంలో అ స్వస్థకు గురికావడంతో కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక హాస్పిల్ కు తరలించారు. పద్మారావు ను పరిశీలించిన వైద్యులు గుండె పోటుగా నిర్ధారించి వెంటనే స్టంట్ వేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అదృష్టవషత్తూ ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని వైద్యులు పేర్కొన్నారు.చికిత్స అనంతరం అయన హైదరాబాద్ కు చేరుకున్నారు. మరో వైపు పద్మారావు ప్రాణాలతో ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. పద్మారావు కు గుండెపోటు వచ్చిందని తెలిసిన ఆయన అభిమానులు,పార్టీ కార్యకర్తలు కంగారు పడ్డారు. మరోవైపు ఆయన కోలుకున్ని ఇంటికి చేరడంతో పరామర్శించేందుకే తరలి వస్తున్నారు.

# కలెక్టరేట్‌లో ఆన్లైన్ పేకాట

## ఆసాంఘిక కార్యకలాపాలు కలెక్టర్ కార్యాలయంలోనే!



**మెదక్ జనవరి 20(ప్రజాకలం ప్రతినిధి)**

కలెక్టరేట్ కార్యాలయంలో ఓ ఉన్నతాధికారి పని సమయాల్లోనే ఆన్లైన్ రమ్మి ఆడిన ఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది.చట్టాన్ని అమలు చేయాల్సిన జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలోనే ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించే చర్యగా మారింది. ఈ ఘటన ప్రజాకలం కెమెరాకు చిక్కింది. కలెక్టరేట్ సెక్షన్ ఎఫ్, జీ & హెచ్ 1 బ్లాక్‌లలో పనిచేస్తున్న ఓ ఉన్నతాధికారి ఏకంగా ఆన్లైన్ రమ్మి దుకాణం పెట్టారు.

**గతంలోనూ వివాదాస్పదమే!**

ఈ అధికారి గతంలో ఓ మండలంలో అవినీతి ఆరోపణలపై బదిలీకి గురయ్యారు. మెదక్ కలెక్టరేట్‌కు వచ్చినప్పటికీ ఆయన తీరు మారలేదు. విధినిర్వహణలోనూ నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ,మళ్లీ అదే తీరు కొనసాగించడం ఆయన రూటే సపరేటు.

**అధికారుల నిర్లక్ష్యంపై చర్యలేవీ?**

జిల్లా కలెక్టరేట్ వంటి కీలక స్థలంలోనే చట్టాలను ఉల్లంఘించడం ఎంత దారుణమో ఇది స్పష్టంగా చూపుతోంది. ఈ ఘటనలపై జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్పందించి ఆఫీసర్ల పనితీరును పునఃసమీక్ష చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం అధికారులు ప్రజల కోసం పనిచేయాల్సిన వారే ఈ వ్యవస్థలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు కొనసాగితే ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం కోల్పోతారు. మెదక్ కలెక్టరేట్‌లో జరుగుతున్న ఇలాంటి ఘటనలు నిర్లక్ష్యానికి ఓ ఉదాహరణగా నిలుస్తుంది. ఈ అధికారిపై ఓ అజ్ఞాత వ్యక్తి ఆర్టిఐ దరఖాస్తులు చేసుకున్నారు. సంవత్సరం గడిచిన సమాధానం ఇవ్వలేకపోయారు. ఈ అధికారి ఎంత అవినీతికి పాల్పడ్డారో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. గతంలో ఈ అధికారి ఓ మండలంలో ఎమ్మార్వోగా విధులు నిర్వహించారు. ఈ అధికారి అవినీతి బాగోతం మరిన్ని ప్రసారాలు **మీ ప్రజాకలం దినపత్రికలో చూడండి.**




# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

**హైదరాబాద్, జనవరి 21 (ప్రజాకలం ప్రతినిధి):**

రాష్ట్రంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ప్రారంభమైన గ్రామ సభల్లో గతంలో ఈ పథకాలకు దరఖాస్తు చేసుకోనివారు కూడా ఇప్పుడు చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా పలువురు మంత్రులు స్పష్టం చేసారు.

నేటి నుండి 24 వ తేదీ వరకు జరుగుతున్న గ్రామ సభల నిర్వహణ, ప్రజల స్పందన, నాలుగు పథకాల కు సంబంధించి జిల్లా కలెక్టర్లతో నేడు సాయంత్రం సచివాలయం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. డిప్యూటీ సి.ఎం మల్లు భట్టి విక్రమార్క,



రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు దాదాపు రూ.40 వేల కోట్ల రూపాయలు వ్యయం అవుతాయని వెల్లడించారు. దాదాపు పదేళ్ల తర్వాత రాష్ట్రంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నందున ఈ రెండు పథకాలకు అత్యధికంగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరి అనేది నిరంతర ప్రక్రియ అని, గతంలో దరఖాస్తు చేయని వారు ఈ గ్రామ సభలలో ఇవ్వొచ్చని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే వచ్చిన దరఖాస్తు దారుల్లో ఇల్లు లేని వారు, ఇళ్ల స్థలం ఉండి ఇల్లు లేని వారి జాబితా గ్రామ సభలలో తెలియచేయాలని, మరెవ్వరైనా దరఖాస్తు చేసుకోక పోతే తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్టు వివరించారు.

ఇప్పటివరకు రేషన్ కార్డుల జారీకి సంబంధించి అర్హులైన వారి జాబితాను ప్రకటించలేదని, అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప అర్హులైన వారిని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నేడు జరిగిన గ్రామ సభలు విజయవంతంగా జరిగాయని, ఇందుకు జిల్లా కలెక్టర్లను అభినందించారు. ఈ నాలుగు పథకాలకు సంబందించి స్వీకరించే దరఖాస్తులలో తప్పనిసరిగా దరఖాస్తుదారుల పేరు, ఆధార్ కార్డు నెంబర్, చిరునామా, ఇంటి అడ్రస్ తదితర వివరాలను తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. కాగా, నేడు రాష్ట్రంలో 4098 గ్రామాలలో గ్రామసభలను విజయ వంతంగా నిర్వహించినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

# 66 రోజులు జైలులో మగ్గిన లగచర్ల రైతులు

హైదరాబాద్, జనవరి 21 : ఒక సంఘటన.. కానీ రెండు కేసులు.. ఒక కేసులో జైలుకు వెళ్లి హైకోర్టు నుంచి బెయిల్‌పొంది బయటకు రాగానే అదే ఘటనపై నమోదైన మరో కేసులో మళ్లీ అరెస్టు.. తిరిగి అదే జైలు! ఇలా ఒకటీ రెండు కాదు.. ఏకంగా 66 రోజులపాటు జైలు జీవితం! వాళ్లేదో దొంగలు కాదు.. ఉగ్రవాదులు అంతకన్నాకాదు. తమ భూమిని సర్కారు గుంజుకుంటే కడుపుమండి తిరగబడిన రైతులు. వికారాబాద్ జిల్లా సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ పరిధిలోని లగచర్లలో రెండు నెలల క్రితం అధికారులపై జరిగిన దాడిలో పోలీసులు పలువురు గ్రామస్థులపై కేసులు నమోదుచేశారు. ఈ కేసుల్లో రెండోసారి జైలుకు వెళ్లిన నలుగురు రైతులు హైకోర్టు ఆదేశం మేరకు రూ. 25 వేల పూచీకత్తుపై మంగళవారం విడుదలయ్యారు.

లగచర్లలో నవంబర్ 11న అధికారులపై జరిగిన దాడికి సంబంధించి బొమ్రాస్‌పేట పోలీసులు 27 మందిని రిమాండ్‌కు పంపారు. వీరిలో కొంతమందికి గతంలోనే హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో సంగారెడ్డి జైలు నుంచి విడుదలయ్యారు. మిగిలినవారిలో రమేశ్, గోపాల్‌నాయక్, మాదరయ్య, మంగ్యానాయక్ అనే నలుగురు రైతులకు ఈ నెల 8న హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో వీరు సంగారెడ్డి జైలునుంచి విడుదలయ్యారు. కానీ పోలీసులు వీరిపై క్రైం నంబర్లు 154, 155పై కూడా కేసులు ఉన్నాయంటూ వెంటనే అరెస్టు చేశారు. దీంతో రైతులు మళ్లీ సంగారెడ్డి జైలులోనే ఉండాల్సి వచ్చింది.

**హైకోర్టులో బెయిల్ మంజూరు**

మళ్లీ అరెస్టు అయిన రైతులకు సంబంధించిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ మంగళవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ నిందితులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ అదే ఘటనకు చెందిన మరో కేసులో మళ్లీ అరెస్టు చేశారని తెలిపారు. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదిస్తూ.. లగచర్ల గ్రామస్థులు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగానే కేసులు నమోదు అయ్యాయని వివరించారు. వాదనలను, రికార్డులను పరిశీలించిన హైకోర్టు.. గ్రామస్థులు ఇచ్చిన వాంగ్మూలాల్లో పిటిషనర్ల పేరు తప్ప మరేమీ ప్రత్యేకంగా కనించడంలేదని తప్పు పట్టింది.

నేరాల్లో కూడా వారి పాత్ర గురించి ఏమీ లేదని చెప్పింది. నవంబర్ 16 నుంచి జనరవి 8 వరకు తిరిగి 9 నుంచి జైలులోనే ఉన్నారని, ఒకే సంఘటనపై వేర్వేరుగా మూడు కేసులు నమోదు చేయడాన్ని, ప్రధాన నిందితుడు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో సవాల్ చేసి ఉత్వర్లు పొందారని గుర్తుచేసింది. ఒక ఘటనపై వేర్వేరు కేసులను ఒకటిగా పరిగణించాలని పట్నం కేసులో ఉత్తర్వులు జారీ చేసినట్టు చెప్పింది. ఒక కేసును కొనసాగించి మిగిలిన కేసుల్లో ఇచ్చిన ఫిర్యాదులను వాంగ్మూలాలుగా పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించినట్టు తెలిపింది.

తమ ముందున్న కేసులో జైలుకు వెళ్లిన వాళ్లు రైతులని గుర్తుచేసింది. ఒక కేసులో బెయిల్ మంజూరు చేశాక..నిందితులు విడుదలైన తర్వాత మిగిలిన కేసుల్లో అరెస్ట్ చేసిన వైనాన్ని లోతుగా పరిశీలిస్తామని ప్రకటించింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 12కు వేసింది. పిటిషనర్లు నలుగురి నుంచి రూ.25వేల చొప్పున వ్యక్తిగత పూచికత్తులు తీసుకుని వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com